జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :172 పేజీలు 8 వెల : 5 మార్చి 06 గురువారం 2025




# ప్రజలు కూటమి వెంటే ఉన్నారని తేలింది



**ల్యాండ్ గ్రాబింగ్ చట్టం వస్తే పిడి కేసులు పెడతాం**

**గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించుకున్నారు**

**గుజరాత్‌లో చట్టం వచ్చాకే ఆక్రమణలు ఆగాయి**

**ఢిల్లీలో మీడియాతో సిఎం చంద్రబాబు నాయుడు**

**న్యూఢిల్లీ:** ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అమల్లోకి వస్తే భూ ఆక్రమణలు తగ్గి, నేరస్థులకు అరదండాలు పడతాయని, సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారు. ఏపీ శాసనసభ, మండలి ముందుకు ఈ బిల్లు వచ్చింది. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును త్వరగా ఆమోదించాలని కోరాం. ఈ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ రాజకీయ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయిన సీఎం.. అనంతరం మీడియాతో మాట్లాడారు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నాం. ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. అభివృద్ధి సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం. ఇవాళ ఢిల్లీ రెండు కీలక సమావేశాలు జరిగాయి. ఏపీ రాజకీయ పరిణామాలపై అమిత్ షాతో చర్చించాం. ఎన్డీఏ ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించాం. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగింది. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు.. గతంలో ప్రైవేట్ భూములను 22ఇలో చేర్చారు. గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించారని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొవిజన్ బిల్లు గురించి చర్చించాం. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు వచ్చాయి. గతంలో అధికారులు, నాయకులు కలిసిపోయారు. ప్రైవేటు భూములను బలవంతంగా 22ఏలో చేర్చారు. అటవీ భూములను కూడా ఆక్రమించారు. రాష్ట్రంలో గంజాయి సాగు, డ్రగ్స్ పెద్ద సమస్యగా ఉంది. వీటి నిర్మూలను వ్యవస్థలు ఏర్పాటు చేశాం. గంజాయి కట్టడి చేస్తే ఉపాధితో పాటు ప్రోత్సాహకాలు ఇస్తాం. గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకువస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు విజయవంతంగా అమలైంది. ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. ఏపీలో గంజాయి అనే మాట వినిపించకుండా చేసి, యువతను సన్మార్గంలో నడిపించేలా చర్యలు తీసుకుంటాం. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెట్టనున్నట్లు వెల్లడించారు.

# బాహుబలి బడ్జెట్ అంటూ గొప్పలు

**లెక్కలు తప్పు...అన్నింటా సున్నాలే**

**బడ్జెట్ గారడీ అని తేలిపోయింది.**

**సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు టోపీ**

**నిరుద్యోగ భృతి పేరుతో మోసం**

**4లక్షల ఉద్యోగాల కల్పన ఓ దగా**

**మా హయాంలో 40 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం**

**పరిశ్రమలు వెనక్కి పోతున్నాయి**

**గతానికి..నేటికీ తేడాను ప్రజలు గుర్తించారు**

**అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేదు కనుకే మీడియా ముందుకు వచ్చా**

**బడ్జెట్‌పై నిలదీసిన వైకాపా అధినేత జగన్**



**అమరావతి:** కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై మీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతున్న మాటలు వినడం లేదు. అందుకే మీడియా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హామీల కోసం అరకోర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోందని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యోగాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమాధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయిచింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో వివిధ సెక్టార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 6 లక్షలు. మొత్తం మా పాలనలో

అన్నీ రంగాలకు కలిపి 40 లక్షల పైచిలుకు ఉద్యోగాలిచ్చాం. ఆధార్ కార్డులతో సహా ఆ వివరాలు చెప్పగలం. ఇది ఎవరూ కాదనలేని సత్యాలని అన్నారు.

18 నుంచి 60 ఏళ్ల మహిళకు సంవత్సరానికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి అన్నారు. దానికి ఎగనామం పెట్టారు. ఉచిత బస్సు కోసం మహిళలంతా ఎదురు చూస్తున్నారు. ఉచిత ప్రయాణాలు ఎప్పుడెప్పుడు చేస్తామా అని ఆశగా చూస్తున్నారు. మహిళల సంక్షేమం పేరిట ఈ హామీతో రూ.7 వేల కోట్లు ఎగ్గొట్టారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేల సాయం అన్నారు.

# ఫలించిన హరీశ్‌రావు ప్రయత్నం

## రంగనాయకసాగర్‌కు నీటి ఎత్తిపోతలు ప్రారంభం



**సిద్దిపేట:** సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ మీదుగా రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖకు స్పందన లేకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడారు. రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వెంటనే నీరు ఎత్తిపోయకుంటే 50 వేల ఎకరాల్లో పంట ఎండిపోతుందని.. రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంట చేతికొచ్చేదాకా సాగునీటిని అందుబాటులో ఉంచాలని.. గడిచిన నాలుగేళ్ల పాటు సాగునీరు అందించిన తీరును వివరించారు. కనీసం 1టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. ఈ క్రమంలోనే

ఈ రోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. ఎందుకూ పనికిరాదని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు ఇదే కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగాలైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోస్తూ పంటలకు నీరందిస్తున్నారనే చర్చ జరుగుతున్నది.

# 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

**నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే..**

**నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న సీఎం రేవంత్**



హైదరాబాద్: నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు.

# తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు



**బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న**

హైదరాబాద్: ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్

గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు.

# నేను ఆత్మహత్య చేసుకోలేదు

**అధికమొత్తంలో నిద్రమాత్రలు వాడా పోలీసులకు వాంఙ్మూలం ఇచ్చిన గాయని కల్పన**




# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం




**చురుకుగా సహాయక చర్యలు**

**కార్పొరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**

# మిగులు జలాలపై కేంద్రానికి లేఖ రాయండి

**చంద్రబాబుకు హరీష్ రావు సవాల్**



**సిద్దిపేట:** మిగులు జలాలే వాడుకుంటున్నామని అంటున్న చంద్రబాబు..దమ్ముంటే తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరం లేదని చెప్పాలని ఎపి సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. 'మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే సమ్మక్క సారక్క, సీతమ్మ సాగర్, వార్ధా ప్రాజెక్టు, కాళేశ్వరంలో మూడో ప్రాజెక్టుకి అనుమతులు ఇవ్వమని కేంద్రానికి చెప్పండి. లేఖ రాయండని సవాల్ చేశారు. అప్పుడు మేము మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉందని నమ్ముతాం. మీ రెండు కళ్ళ సిద్ధాంతం కరెక్ట్ అని చెబుతాం. కేంద్ర బడ్జెట్ లో మీ వాటా మీరు తీసుకున్నారు.. మరి తెలంగాణకి ఎందుకు ఇవ్వలేదని ఎందుకు ప్రశ్నించలేదు. మీకు తెలంగాణపై ప్రేమ లేదు.. మా హక్కుల కోసం ఏనాడు పోరాడలేదు. గోదావరిలో తెలంగాణకి 969 టీఎంసీల నీటిని కేటాయించారు. అవి మమ్మల్ని వాడుకొనివ్వండి.' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మీరు మాట్లాడుతున్నదానికి మీ చేతలకు సంబంధం లేదని సీఎం చంద్రబాబును హరీష్ రావు విమర్శించారు. వైజాగ్ ఉక్కు పరిశ్రమలాగా మా ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని కాపాడాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చినట్టు పాలమూరు ప్రాజెక్టుకి జాతీయ హోదా అడగాలన్నారు. ఇక్కడ ఉన్న ఎంపీలు పార్లమెంట్లో మౌనం వహిస్తున్నారని.. ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని విమర్శలు గుప్పించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## కేసు విచారణకు పలుమార్లు గైర్హాజరు

లక్నో: ఓ కేసు విషయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఉత్తర్‌ప్రదేశ్‌లోని న్యాయస్థానం రూ.200 జరిమానా విధించింది. పదే పదే విచారణకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 14న తదుపరి విచారణకు హాజరు కాకుంటే మాత్రం తీవ్ర చర్యలుంటాయని రాహుల్ గాంధీని హెచ్చరించింది.మహారాష్ట్రలో 2022లో మీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. వీర్ సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్య్ర సమరయోధుడైన వీర్ సావర్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు సంబంధించి తాజాగా మరోసారి విచారణ జరిగింది. రాహుల్ గాంధీ తరఫున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరై.. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అయితే, పదే పదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఆయనకు రూ.200 జరిమానా విధించిన అప్పర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం.. తదుపరి విచారణకు రాహుల్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించింది. లేని పక్షంలో నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంటు జారీ చేస్తామని హెచ్చరించింది.

## తల్లికి వందనానికి త్వరలో మార్గదర్శకాలు: లోకేశ్

అమరావతి: 'తల్లికి వందనం' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. 'తల్లికి వందనం'

పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే ఇస్తాం. బడ్జెట్‌లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించాం. గత ప్రభుత్వంలో దీనికి ఏడాదికి రూ.5,540 కోట్లు కేటాయించారు, గతంతో పోలిస్తే ఇది 50శాతం అధికం. ఎన్నికలకు ముందు సూపర్-6 అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'తల్లికి వందనం' పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. మే నెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలుంటే అంతమందికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తాం' అని లోకేశ్ తెలిపారు.

## నేను ఆత్మహత్య చేసుకోలేదు

**హైదరాబాద్:** తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని, తన కుమార్తె విషయంలో చోటుచేసుకున్న మనస్పర్థల వల్ల నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లినట్టు గాయని కల్పన తెలిపారు. ఈ విషయానికి సంబంధించి కేపీహెచ్‌బీ పోలీసులు

ప్రెస్‌నోట్ విడుదల చేశారు. 'కల్పన గత 5 సంవత్సరాల నుంచి భర్తతో కలిసి హైదరాబాద్‌లోని విల్లాలో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె దయ ప్రసాద్‌కి, కల్పనకు మధ్య చదువు విషయంలో ఇటీవల మనస్పర్థలు వచ్చాయి. అనంతరం ఆమె హైదరాబాద్‌కు చేరుకున్నారు. అదే సమయంలో కల్పన భర్త ప్రసాద్.. ఆమెకు పలుమార్లు ఫోన్ చేయగా స్పందన లేదు. దీంతో, ప్రసాద్ కాలనీ వెల్ఫేర్ సభ్యులకు ఫోన్ చేసి చెప్పగా, వారు ఆఎంఒ 100కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. కేపీహెచ్‌బీ పోలీసులు, కాలనీ వెల్ఫేర్ మెంబర్స్ ఇంటి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో వెనుక వైపు ఉన్న కిచెన్ డోర్ నుంచి లోపలికి ప్రవేశించి, బెడ్ రూమ్‌లో అపస్మారక స్థితిలో ఉన్న కల్పనను సమీపంలోని ఆస్పత్రికి తరలించాం ' అని పోలీసులు వెల్లడించారు. తాను ఆత్మహత్యాయత్నం చేయలేదని, ఈ ఘటనలో ఎవరి ప్రమేయం లేదని కల్పన చెప్పినట్టు పోలీసులు పేర్కొన్నారు. తనకు, తన కుమార్తెకు జరిగిన విషయంలో నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకోవడం వల్ల ఇలా జరిగిందని ఆమె వెల్లడించినట్టు తెలిపారు.

## టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

నల్లగొండ: నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. త్వరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు.

కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమికి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జనాభా పెరుగుదలతో యూపి, బీహార్‌లకు లబ్ది

**న్యూఢిల్లీ:** పునర్విభజన జనాభా మేరకు జరిపితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరిగి, దక్షిణిదిలో తగ్గుతాయి. ముఖ్యంగా జనాభాకు తగినట్టు సీట్లు పెంచాలంటే బీహార్, యు.పి వంటి చోట్ల సంఖ్య రెట్టింపవుతుంది. ఈ పెంపు అన్నది జనాభా పెరుగుదలకు కృషి చేసినందుకు బహుమానంగా భావించాల్సి ఉంటుంది. అయితే దక్షిణాదిలో సీట్లు తగ్గవని అమిత్ షా హామీ ఇస్తున్నా..నమ్మిక కుదరడం లేదు. ఎందుకంటే బిజెపి ఏది అనుకుంటే అది చేసి తీరుతుంది. ఒక లెక్క ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలకు 32 స్థానాలు పెరిగితే దక్షిణాదిన 24 తగ్గుతాయి. కేరళకు 20లో ఆరు నుంచి ఎనిమిది కోల్పోవలసి రావచ్చంటున్నారు. అదే ఉత్తరప్రదేశ్‌కు 80 నుంచి 91కి చేరతాయి. బీహార్‌కు పది పెరగ్గా ఎం.పి, రాజస్థాన్‌కు కూడా గణనీయమైన పెరుగుదల వుంటుంది. 1977లో సగటున ఒక్కో ఎం.పి 10.11 లక్షల ఓటర్లకు ప్రాతినిధ్యం వహించేవారు. సగటు ఓటర్ల సంఖ్య నియోజకవర్గానికి ఎంత వుండాలనేదానిపై నిషేధమేమీ

లేదు. ఉదాహరణకు ఇప్పుడు కూడా అదే తరహాలో 10.11 లక్షల మందికి ఒకరి చొప్పున నిర్ణయించేట్టయితే ప్రస్తుత జనాభా ప్రకారం 1400 మంది లోక్‌సభ సభ్యులవుతారు. ఆ ప్రకారం యు.పి, బీహార్‌ల సభ్యుల సంఖ్య మూడంతలు పెరుగుతుంది. తమిళనాడు, కేరళ వంటివి రెండింతలే పెరుగుతాయి. అదే బీహార్, యు.పి లను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరుగుదల రేటు 4.0గా వుంది. మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. హిందీ రాష్ట్రాలు ముఖ్యంగా పెద్దవైన ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది. జనాభా నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం, మత సంబంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక వున్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజక వర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా వుంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది.ఏ.పి, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి. దేశ వ్యాపితంగా చూస్తే అది అయిదో స్థానంలో వుంది. ఏకపక్షంగా పునర్విభజన జరిపితే 7,8 స్థానాలు తగ్గిపోతాయి. 11 వరకూ తగ్గొచ్చని మరో లెక్క కూడా వుంది. కొత్త పార్లమెంటులో 888 మంది సభ్యులకు చోటు కల్పించారు. కనుక పాత నిష్పత్తి ఫార్ములా చెల్లుబాటు కాదు.

# భర్త కిడ్నీని రూ.10 లక్షలకు అమ్మేసి.. డబ్బు తీసుకుని ప్రియుడితో పారిపోయిన భార్య

భార్యాభర్తలు అంటే పెళ్లి అయిన క్షణం నుంచి ప్రాణం పోయే వరకు కలిసి ఉండే బంధం. కానీ కొందరు చేస్తున్న పనులు.. ఆ బంధానికే కళంకం తెచ్చేలా ఉంటున్నాయి. భర్త కిడ్నీని అమ్మేసిన ఓ భార్య.. వచ్చిన డబ్బుతో తన ప్రియుడితో కలిసి పారిపోయిన సంఘటన ఇప్పుడు తీవ్ర విమర్శలకు కారణం అవుతోంది. కుమార్తె పై చదువుల కోసం కిడ్నీ అమ్మేద్దామని భర్తను నమ్మించిన భార్య.. రూ.10 లక్షలకు విక్రయించింది. వచ్చిన డబ్బును తీసుకుని.. తన లవర్‌తో వెళ్లిపోయింది. వారిద్దరినీ దొరకబట్టినా.. ఆమె మనసు కరగలేదు.

భర్త కిడ్నీని రూ.10 లక్షలకు అమ్మేసి.. డబ్బు తీసుకుని ప్రియుడితో పారిపోయిన భార్య

పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన ఒకటి చోటు చేసుకుంది. తాళి కట్టిన భర్త ప్రాణాలనే ఫణంగా పెట్టిన ఓ భార్య.. అతడి కిడ్నీని విక్రయించి.. వచ్చిన డబ్బుతో లవర్‌తో వెళ్లిపోయింది.


భర్తను బలవంతపెట్టి కిడ్నీని అమ్మేలా ఒత్తిడి తీసుకువచ్చిన ఆ భార్య.. వచ్చిన డబ్బుతో తన కుమార్తెను మంచి చదువులు చదివించుకుందామని చెప్పింది. అయితే తన భార్య చెప్పిన విషయాలన్నీ గుడ్డిగా నమ్మిన ఆ అమాయక భర్త.. కిడ్నీని ఇచ్చేశాడు. ఆ కిడ్నీ అమ్మగా.. రూ.10 లక్షలు వచ్చాయి. ఆ డబ్బు తీసుకువచ్చిన తర్వాత రాత్రి ఎవరికీ తెలియకుండా ఆ రూ.10 లక్షలు తీసుకుని.. ప్రియుడితో కలిసి పారిపోయింది. అయితే అసలు విషయం బయటపడిన తర్వాత ఆ భర్త.. వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారికి 10 ఏళ్ల కుమార్తె ఉంది. ఇక భార్య, ఆమె లవర్ ఆచూకీ తెలిసి అక్కడికి వెళ్లగా.. వారి ముందే గడియపెట్టేసుకుని వెళ్లగొట్టింది.

హౌరా జిల్లాలోని సంక్రైల్‌లో జరిగిన ఈ ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. బాధితుడికి 10 ఏళ్ల కుమార్తె ఉండగా.. అతడు సంపాదించే ఆదాయం ఆమె చదువుకు అయ్యే ఖర్చులకు సరిపోలేదు. దీంతో అతడి కిడ్నీ అమ్మేస్తే.. కుమార్తె చదువుతోపాటు కుటుంబ ఆర్థిక సమస్యలు కూడా తీరుతాయని భార్య నమ్మించింది. కుమార్తె భవిష్యత్ నాశనం అయితే అందుకు బాధ్యత అతడిదే అని ఆ భార్య నిత్యం ఘర్షణ పడుతూనే ఉండేది.

అయితే ఆమె అంత ఒత్తిడి ఎందుకు చేస్తుందో ఆ భర్త కనిపెట్టలేకపోయాడు. చివరికి తన కూతురి భవిష్యత్తును ఆలోచించి కిడ్నీ అమ్మేసేందుకు అంగీకరించాడు. దీంతో నెలరోజుల పాటు కిడ్నీని అమ్మేందుకు భార్యాభర్తలు వెతికారు.

చివరికి ఆ భర్త కిడ్నీ.. రూ. 10 లక్షలకు అమ్ముడుపోయింది. ఇద్దరూ కలిసి కిడ్నీ కొనే వ్యక్తి వద్దకు వెళ్లి డబ్బు తీసుకుని వచ్చారు. ఆ డబ్బును తన వద్దే పెట్టుకున్న భార్య.. ఉదయాన్నే బ్యాంకులో డిపాజిట్ చేద్దామని నమ్మించింది. కానీ అదేరోజు రాత్రి.. ఇంటి నుంచి ఆమె పారిపోయింది. కొన్ని రోజుల తర్వాత శుక్రవారం తన భార్య బరాక్‌పూర్‌లోని సుభాష్ కాలనీలో రవిదాస్ అనే వ్యక్తితో నివసిస్తున్నట్లు భర్తకు తెలిసింది. ఈ క్రమంలోనే తన కుమార్తెతో కలిసి అక్కడికి చేరుకున్న భర్తను చూసిన ఆ భార్య షాక్ అయింది.

వారిని చూసి ఇంట్లోకి వెళ్లి తలుపు గడియపెట్టుకుంది. డబ్బులు ఇవ్వను.. ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించింది. అంతేకాకుండా విడాకులు పంపిస్తానని బ్లాక్ మెయిల్ చేసింది. కనీసం తన 10 ఏళ్ల కుమార్తెను చూసి కూడా ఆమెపై జాలి చూపించలేకపోయింది. దీంతో తన భార్య, ఆమెతో కలిసి ఉంటున్న పెయింటర్ రవిదాస్‌పై పోలీసులు కేసు నమోదు చేశాడు.



## మరోసారి అంబానీ కుటుంబం గొప్పమనసు..

మహా కుంభమేళాకు వచ్చే లక్షలాది భక్తుల కోసం రిలయన్స్ సంస్థ సేవా కార్యక్రమాలు చేపట్టింది. భక్తుల కోసం ఆహారం, వాహనాలు, విశ్రాంతి ప్రాంతాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అంతేకాకుండా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం ఆహారం అందిస్తోంది. కుంభమేళాలో భక్తులు తప్పిపోకుండా ఏర్పాట్లు చేసింది. ఇక వైద్య సేవలను కూడా నిర్వహిస్తోంది. సెల్ సిగ్నల్స్‌లో అంతరాయం లేకుండా రిలయన్స్ సంస్థ అన్ని చర్యలు చేపట్టింది.

దేశంలో అనేక సేవా కార్యక్రమాలు, దాతృత్వ సేవలు అందిస్తున్న రిలయన్స్ ఫౌండేషన్.. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలోనూ సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు వచ్చే లక్షల మంది భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తోంది. ఇందుకోసం రిలయన్స్ సంస్థకు చెందిన వాలంటీర్లు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "వి కేర్" ఫిలాసఫీ కింద రిలయన్స్ సంస్థ ఈ కార్యక్రమాలు మొదలుపెట్టింది. ఇలాంటి ఆధ్యాత్మిక సమ్మేళనానికి వచ్చే భక్తులకు సేవ చేస్తే దేవుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు.

మహా కుంభమేళాకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం భోజనం, వాహనాలు, రెస్ట్ తీసుకోవడానికి గుడారాలను రిలయన్స్ సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. మహా కుంభమేళాకు వచ్చే యాత్రికులకు తమ సేవలు ఉంటాయని.. రిలయన్స్ సంస్థ డైరెక్టర్ అనంత్ అంబానీ పేర్కొన్నారు. మహా కుంభమేళా అనేది జీవిత కాల అవకాశం అని.. ఇక్కడికి వచ్చే లక్షలాది మంది భక్తుల ఆరోగ్యం, సంక్షేమం, రక్షణకు సహాయపడే అవకాశం తమకు లభించిందని అనంత్ అంబానీ వెల్లడించారు. ఇప్పటికే అన్నసేవ పేరుతో రిలయన్స్ కుంభమేళాలో భక్తులకు ఆహారం అందిస్తోంది.

ఇవే కాకుండా భక్తుల ఆరోగ్యం కోసం కూడా రిలయన్స్ సంస్థ పలు సేవలు చేస్తోంది. వైద్యసేవల కింద ఓపీడీ, డెంటల్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. మహిళలకు ప్రత్యేకంగా అవసరమైన చికిత్సలను సిద్ధంగా ఉంచింది. అంతేకాకుండా ప్రయాగ్‌రాజ్ నుంచి త్రివేణి సంగమం వద్దకు భక్తులు చేరుకునేందుకు వీలుగా వాహనాలను కూడా నడిపిస్తోంది. మరోవైపు.. ప్రయాగ్‌రాజ్ జిల్లా యంత్రాంగంతో కలిసి మరిన్ని కార్యక్రమాలు చేపడుతోంది. త్రివేణి సంగమంలో ఎమర్జెన్సీ సమయంలో ఉపయోగించేందుకు లైఫ్ జాకెట్లు, బోట్లకు అవసరమైన ఏర్పాట్లను కూడా రిలయన్స్ చేసింది. కంపా ఆశ్రమ్స్ పేరిట రిలయన్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ రెస్ట్ జోన్లను మహా కుంభమేళాలో నిర్వహిస్తోంది. మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చిన భక్తులు తప్పిపోకుండా ఉండేందుకు ఎటు వైపు వెళ్తే ఏ మార్గం వస్తుందో తెలిపేలా బోర్డులను ఏర్పాటు చేసింది.

ఇక సెల్‌ఫోన్ సిగ్నల్స్‌లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా బీటీఎస్‌లు, ట్రాన్స్‌పోర్ట్ టవర్లను కూడా రిలయన్స్ ఏర్పాటు చేసింది. కీలకమైన ప్రాంతాల్లో కొత్త ఆప్టికల్ ఫైబర్ లైన్లను కూడా వేసింది. మహా కుంభమేళాలో విధులు నిర్వహించే పోలీసులకు నీటి సౌకర్యాలు, వాచ్ టవర్లు, బారికేడ్లను సమకూర్చింది. ఈ మొత్తం సేవలను భక్తుల వరకు చేర్చేందుకు ద్వారకలోని శారదా పీఠం, శంకరాచార్య ఉత్సవ్ సేవాలయా ఫౌండేషన్, నిరంజని అఖాడా, ప్రభు ప్రేమ్ సంగ్ ఛారిటబుల్ ట్రస్ట్, పరమార్థ్ నికేతన్ ఆశ్రమంతో కలిసి రిలయన్స్ సంస్థలు పనిచేస్తోంది.

# బిజెపి పునర్విభజన రాజకీయం !

దక్షిణాదిలో బిజెపి పెద్దగా పట్టు సాధించలేకపోతోంది. తమిళనాడు, కేరళలో అడుగు పెట్టడమే కష్టంగా ఉంది. గత దశాబ్దంగా ఎంతగా ప్రయత్నించినా ఒక్కసీటు సాధించడం కష్టంగా మారుతోంది. ఈ క్రమంలో

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరిగే బదులు తగ్గుతాయన్న ఆందోళన ఇప్పుడు దక్షిణాది నేతల్లో కలవరానికి గురి చేస్తోంది. 2011 జనాభా లెక్కలు తీసుకుంటే, అప్పటికీ ఇప్పటికీ దక్షిణాదిలో జనాభా తగ్గింది. ఈ లెక్కన సీట్లు పెరగాల్సింది పోయి తగ్గే ప్రమాదం ఉంది. ఇదే విషయమై ప్రధానంగా తమిళనాడు సిఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పిల్లలను కనాలని నవదంపతులకు పిలుపునివ్వడం కూడా జరిగింది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు జరిపించాలి. మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఎమర్జెన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రాల్లో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. అందువల్ల సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం ఎంపిల సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్వి భజన పక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. దీంతో ఇప్పటి వరు ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంది. ఈ సమయంలో గందరగోళం చెలరేగుతోంది. ఉన్నసీట్లు తగ్గిస్తే తమకు పార్లమెంటులో పట్టు లేకుండా పోతోందన్న ఆందోళన మొదలయ్యింది. నిజానికి ఇదో కీలకమైన అంశం. విధాన నిర్ణయం కూడా. ఇలాంటి కీలకాంశాలపై పారదర్శకంగా సమగ్రంగా చర్చ జరగాలి. దక్షిణాది నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ కేంద్రం మాత్ర స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా చూడడం కేంద్ర ప్రభుత్వ విద్యుక్త ధర్మం. ఎలాగూ దక్షిణాదితో వచ్చే లాభం లేదు కనుక సీట్లు తగ్గిస్తేనే మంచిదన్న కుత్సిత ఆలోచన ఏదైనా ఉందా అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి బిజెపి యత్నిస్తోందని అనేక ఆరోపణలు సైతం ఉన్నాయి. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరగడానికి చర్యలు అవసరం. నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ స్టాలిన్ విమర్శ చేస్తున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా కోరుతున్నారు. దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానిం చారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతున్న వేళ ఈ ఆందోళనపై స్పష్టత రావాల్సి ఉంది. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ప్రగతిని సాధించాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింద ని అంచనా వేశారు. అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ పక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది. బిజెపి ఎన్నిఎత్తులు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేకపోయింది.

# శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

**కారంపూడి, ఉదయం న్యూస్, మార్చి 05 :**




54వ జాతీయ భద్రతా వారోత్సవాలను కారంపూడి శివారులో ఉన్న శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ప్రమాధాలను నివారించడానికి భద్రతను అనుసరించాలన్నారు. భద్రత, ఆరోగ్యం ,పర్యావరణ, పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పరమేశ్వరరావు, రాంబాబు అనంతరం భద్రత పథకాన్ని ఆవిష్కరించారు. కార్మికుల చే ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భద్రతపై నిర్వహించిన వ్యాసరచన, నివాదములు మరియు చిత్రలేఖములు పోటీల్లో పాల్గొన్న విజేతలకు పరమేశ్వరరావు, రాంబాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీలో పని చేస్తున్న వివిధ విభాగాల అధిపతులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ అదుపు తప్పి డ్రైవర్ మృతి

**కారంపూడి, ఉదయం న్యూస్, మార్చి 5**



: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం, నరమలపాడు శివారులో బుధవారం తెల్లవారుజామున ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలోకి దూసుకు వెళ్ళటంతో డ్రైవర్ ట్రాక్టర్ కిందపడి మృతి చెందారు. పూర్తి వివరాల్లోకెళితే కాకినాడ జిల్లా, పత్తిపాడు మండలం,చింతలవూరు గ్రామానికి చెందిన తాడి.సత్తిబాబు (40) పల్నాడు జిల్లా, వినుకొండ నుండి తెలంగాణ సూర్యపేట కు సుబాబులు చెట్లు నరకడానికి వెళ్తున్న తరుణంలో కారంపూడి మండలం,నరమలపాడు శివారులో ట్రాక్టర్ అదుపుతప్పడంతో డ్రైవర్ కింద పడిపోవడంతో ట్రాక్టర్ టైర్ అతని పైకి ఎక్కటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాకినాడ జిల్లా నుండి వినుకొండకు చేరుకొని అక్కడ ఉన్న ట్రాక్టర్ ను తెలంగాణకు తీసుకెళు_న్న తరుణంలో మృత్యువు కాటు వేసింది. దీంతో కారంపూడి ఎస్సై. వాసు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్త గురజాల ప్రభుత్వ వైద్యశాల కు తరలించారు.

## ఆళ్లగడ్డలో పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన..

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ పట్టణంలోని ఏ.వీ.ఆర్ పాఠశాలలో బుధవారం వృక్ష యజ్ఞం సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు లావణ్య విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం కారణంగా ఓజోన్ పొర దెబ్బతింటూ పర్యావరణానికి హాని కలుగుతున్నదని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళలో మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా భవిష్యత్తులో ఆక్సిజన్ కొరత ను నివారించవచ్చునని లావణ్య వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పీఈటి శివ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

**ఉదయం న్యూస్ : దేవనకొండ మార్చి 5**




దేవనకొండ మండల పరిధిలోని కరిడికొండ గ్రామానికి చెందిన మాదిగ వెంకటేష్ (41) ట్రాక్టర్ పైనుంచి పడి సోమవారం రాత్రి మృతి చెందాడు ఆదోని తాలూకా ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు దేవనకొండ మండలం కరడికొండ గ్రామానికి చెందిన మాదిగ వెంకటేష్ బండలో లోడింగ్ మరియు అన్లోడింగ్ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని అదే పని నిమిత్తం సోమవారం కరిడికొండ గ్రామం నుంచి ఆదోని మండలం వీరపాపురం గ్రామానికి బండల్లోడు తీసుకొని వచ్చి అన్లోడ్ చేసి తిరిగి సొంత గ్రామమైన కరిడికొండకు వెళుతుండగా మార్గమధ్యలో మాదిగ వెంకటేష్ మరియు కుమార్ అనే వ్యక్తి ట్రాలీలో నుంచి జారీ కింద పడిపోయారు కుమార్ స్వల్ప గాయాలతో తప్పించుకోగా వెంకటేష్ కు తీవ్ర గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు వెంకటేష్ మృతదేహాన్ని ఆదోని ఏరియా హాస్పిటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు మృతుడికి భార్య గౌతమి ఇద్దరు కుమారులు మరియు కుమార్తె ఉన్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని యస్ ఐ అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కూలీలకి గాయాలు

**కూలీల ట్రాక్టర్ ని ఢీకొట్టిన మినీ లారీ**

**కారంపూడి, ఉదయం న్యూస్, మార్చి 5**



: రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన ఘటన కారంపూడి మండలం, నరమలపాడు వద్ద బుధవారం ఉదయం చోటుచేసుకుంది. పూర్తి వివరాలోకి వెళ్తే.. కారంపూడి మండలం, మిరియాల గ్రామం నుండి నర్మలపాడు మిర్చి కొతకు వెళ్తున్న ట్రాక్టర్లు ను నరమలపాడు శివారులో అమరావతి నుండి ఇసుకల్లోడుతో వస్తున్న లారీ, ట్రాక్టర్ ను వెనుక భాగంలో ఢీకొట్టడంతో వెనక కూర్చున్న పదిమందికి బాగా గాయాలు కావడంతో కొంతమందిని గురజాల హాస్పిటల్ కు, కొంతమందిని నరసరావుపేట హాస్పిటల్ కు తరలించారు. కొంతమంది చిన్న గాయాలతో బయటపడ్డారు.

# డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తా

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ**

**వనపర్తి,మార్చి 5:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శ డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యపై కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, కాలనీ ప్రజలు మంచినీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వేసవికాలం రావడంతో కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బోర్లు వేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు. డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు, బోర్ల ద్వారా వాడుకుంటున్న నీళ్ల గురించి కాలనీకి వెళ్లి విచారణ చేసి తమకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో మంచినీటి సమస్య రాకుండా చూస్తానని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ను కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు ఫోన్లో సంప్రదించగా గురువారం కాలనీకి వచ్చి మంచినీటి సమస్యను పరిశీలించి పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, తిరుపతి, జమ్మూ, సాయిలీల, బలరాం వెంకటేష్, విష్ణు సాగర్, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో డి.ఎస్.పి కె ప్రమోద్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని విశ్వశాంతి హై స్కూల్లో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష విశ్వశాంతి హై స్కూల్ కోఆర్డినేట్ మేడం వరలక్ష్మి లాయర్ తిరుపాల్ రెడ్డి సభా వేదికగా మహిళ సాధికారత కోసం వ్యాసరచన పోటీలు, వకృతత్వ పోటీలు, చిత్రలేఖనం పోటీలు విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థులు కే పి జి హై స్కూల్ విద్యార్థులు, ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు డాక్టర్ అంబేద్కర్ గురుకుల ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు, కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు ఈ సందర్భంగా డి.ఎస్.పి ప్రమోద్ గారి సూచనలతో వారు చెప్పిన విధంగా నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులుగా మహిళలు పురుషులు సమానమని భావన స్ఫూర్తిగా మహిళలను గౌరవించడం సోదరి భావంతో మెలగడం స్ఫూర్తిగా వారి సూచనల మేరకు క్రింది అంశాలను నిర్వహించడం జరిగింది1).వ్యాసరచన పోటీవిషయం. ..లింగ సమానత్వం మరియు పితృస్వామ్య నిబంధనలను ప్రోత్సహించుటలో మగవారి ప్రమేయము..ఆవశ్యకత. 2 )వకృత్వ పోటీ 1.డిజిటల్ మాధ్యమాల ద్వారా వచ్చే ప్రమాదాలనుండి మహిళా వ్యక్తిగత గోప్యత రక్షణ యొక్క ఆవశ్యకత .2.ఆత్మరక్షణ ఒక ఎంపిక కాదు ఒక అవసరం3.పనిచేసే ప్రాంతంలో మహిళలకురక్షణ ...మౌన వేధింపులను అతిక్రమించుట లేద అధికమించుట.4. బహిరంగ ప్రదేశంలో మహిళా రక్షణ సమస్యలు పరిష్కారములు5.మహిళా రక్షణకు భరోసా కల్పించుటలో మగవారి పాత్ర. చిత్రలేఖనం...లింగ సమానత్వం

మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, అపుష్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమిర్ భాష, విశ్వశాంతి హై స్కూల్ కోఆర్డినేటర్ వరలక్ష్మి, అడ్వకేట్ తిరుపాల్ రెడ్డి, వివిధ పాఠశాల మరియు కళాశాలల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది

# రైతులకు గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలి..

**డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి..**

**జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ( ఏ.ఐ.కే.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకుల డిమాండ్.**

**ఉదయం న్యూస్ :దేవనకొండ మార్చి 5**




దేవనకొండ:- రైతాంగానికి మండల గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్ర, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కండప్ప, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు దాదాపుగా 200 రకాల పంటలకు పైగా పండిస్తున్న కేవలం 20 నుంచి 25 రకాల పంటలకే మద్దతు ధర ప్రకటిస్తున్నాయన్నారు. అది కూడా స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అమలు చేయడం లేదన్నారు. ఏ గ్రేడ్ మిర్చి ధర ప్రస్తుతం 17000 గా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 11700 ఇస్తున్నామని చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుల పేరు చెప్పి అధికారాలు చేపట్టి పబ్బం గడుపుకొని రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు.

ఏపీ అంటే అమరావతి పోలవరమే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతు సమస్యలు, పె%శీ%డింగ్ ప్రాజెక్టుల పైన కూడా

దృష్టి సారించాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, నకిలీ విత్తనాలు,పురుగు మందులను అరికట్టి రైతుకు ప్రోత్సాహకం అందించకపోతే రైతు మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున రైతు సమస్యల పైన రైతాంగం పైన ప్రభుత్వం దృష్టి సారించకపోతే జిల్లా వ్యాప్తంగా రైతు చైతన్య యాత్రలు నిర్వహించి రైతులను చైతన్య పరచి రైతు ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు కృష్ణ, రవికుమార్, అనుమప్ప, కోదండ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే 20 శాతం పెరిగిన స్టాక్..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సెషన్లో తీవ్ర ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్నాయి. లాభాల్లోనే ఉన్నప్పటికీ.. ఒక్కసారిగా పెరిగి మళ్లీ వెంటనే పడిపోతున్నాయి. సెన్సెక్స్ ప్రస్తుతం ఉదయం 11.30 గంటల సమయంలో. 250 పాయింట్లు, నిఫ్టీ 100 పాయింట్ల లాభంలో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని స్టాక్స్ భారీగా దూసుకెళ్తున్నాయి. ఒక స్టాక్ %ు%3 ఫలితాల నేపథ్యంలో 20 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది.

హితాచి ఎనర్జీ ఇండియా లిమిటెడ్ స్టాక్ అదరగొడుతోంది. ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తోంది. 5 శాతం, 10 శాతం కాదు.. ఒక్కరోజే ఏకంగా 20 శాతం దూసుకెళ్లింది. అప్పర్ సర్క్యూట్లో లాకైంది. మళ్లీ మామూలుగా పెరగలేదు. 20 శాతం అంటే ఒక్కో షేరుపై %చీూజు% లో ఏకంగా రూ. 2046.25 పెరగడం విశేషం. కిందటి సెషన్లో రూ. 10,231.25 వద్ద ముగిసిన స్టాక్.. ఇవాళ ఆరంభంలోనే 10 శాతానికిపైగా లాభంతో రూ. 11,444 వద్ద ఓపెన్ అయింది. అక్కడితో ఆగకుండా మళ్లీ దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే కిందటి సెషన్ క్లోజింగ్ నుంచి 20 శాతం పెరిగి చివరకు రూ. 12,277.50 వద్ద అప్పర్ సర్క్యూట్లో లాకైంది. కిందటి రోజు కూడా ఈ స్టాక్ పెరిగింది. 2 రోజుల వ్యవధిలోనే స్టాక్ ధర ఏకంగా 27 శాతానికిపైగా ఎగబాకింది. దీంతో ఇందులో పెట్టుబడులు పెట్టిన వారికి కాసుల వర్షం కురిసింది. భారీగా లాభాలు ఆర్జించారు.

2024-25 ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి ఈ కంపెనీ ఫలితాల్ని బుధవారం రోజు ప్రకటించింది. ఇక్కడ ఇది దలాల్ స్ట్రీట్ అంచనాల్ని అధిగమించి పెర్ఫామెన్స్ చేయడం విశేషం. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే కంపెనీ నికర లాభం క్యూ3లో 498 శాతం మేర పెరిగి రూ. 137.4 కోట్లుగా నమోదైంది. ఇదే సమయంలో కిందటి త్రైమాసికంతో (జులై-సెప్టెంబర్) పోలిస్తే 162.7 శాతం పెరిగింది. క్యూ2లో కంపెనీ లాభం రూ. 52.3 కోట్లుగా ఉంది. ఇక ఇదే సమయంలో కంపెనీ ఆదాయం 31 శాతం మేర పెరిగి రూ. 1672.4 కోట్లకు చేరుకుంది. మూడో త్రైమాసికంలో ఎబిటా రూ. 168.9 కోట్లుగా ఉంది. రికార్డు స్థాయిలో తొలిసారి ఒక త్రైమాసికంలో అత్యధిక విలువతో ఆర్డర్లను అందుకుంది. క్యూ3లో ఈ కంపెనీ ఆర్డర్స్ వాల్యూ రూ. 11,594.3 కోట్లుగా ఉంది. ఖవ్డా (గుజరాత్) నుంచి నాగ్‌పుర్ (మహారాష్ట్ర) వరకు ట్రాన్స్‌మిట్టింగ్ రెనివబుల్ ఎనర్జీ కోసం లార్జ్ హై వోల్టేజ్ డైరెక్ట్ కరెంట్ ఆర్డర్ విలువ పరంగా అతిపెద్దది కావడం ప్రధాన కారణం.

ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 16,549.95 గా ఉండగా.. కనిష్ట ధర రూ. 5590 గా ఉంది. ఇక కంపెనీ మార్కెట్ విలువ రూ. 52.03 వేల కోట్లు. గత 5 రోజుల్లో చూస్తే ఈ స్టాక్ 4 శాతానికిపైగా పెరగ్గా.. నెల రోజుల్లో 14 శాతం పతనమైంది. 6 నెలల్లో 3 శాతం పుంజుకోగా.. ఇదే సమయంలో ఏడాది వ్యవధిలో 118 శాతం పుంజుకుంది. గత ఐదేళ్లలో ఇది 81 వేల శాతానికిపైగా పెరిగింది. బడ్జెట్‌కు ముందు దేశీయ స్టా మార్కెట్ సూచీలు గురువారం రోజు ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్నాయి. వార్త రాసే సమయంలో సెన్సెక్స్ 250 పాయింట్ల లాభంతో 76,780 లెవెల్స్‌లో ఉంది. నిఫ్టీ 100 పాయింట్లు పుంజుకొని 23,260 లెవెల్స్‌లో కొనసాగుతోంది.

# బద్వేలు సమీపంలో 700 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత లారీ స్వాధీనం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణానికి సమీపంలో గోపవరం మండలం శ్రీనివాసపురం రేషన్ బియ్యం స్వాధీనం మైదుకూరుకు చెందిన సూరిశెట్టి ప్రసాద్ కు చెందిన రేషన్ బియ్యం గా గుర్తింపు అక్రమ రైస్ తరలించడంలో సిద్ధహస్తుడు ....ఆ నియోజకవర్గంలో ఏ ఆ పార్టీ అధికారంలో ఉన్న.....ఆ పార్టీ నాయకులు అధికార యంత్రాంగం దాసోహం ఏం మాయ చేసాడో.... కానీ ఇతను ఆడింది ఆటా పాడింది పాట .....మైదుకూరు నుండి చెన్నైకి తరలిస్తున్న 700 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు...సదరు వ్యాపారి లేవి కాంట్రాక్టర్ ముసుగు లొ అక్రమంగా బియ్యం తరలించేందుకు....ముందుగానే ప్రణాలిక లో బాగంగా దక్కించుకున్న వైనం .....బియ్యం శాంపిల్స్ తీసిన పంపీన అదికారులు.

## ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

సి.వి.రామన్ ట్యాలెంట్ స్కూల్ ఆధ్వర్యములో అలరించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన.ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారు. సి. విరామన్ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్.మురళీధర్ ఆధ్వర్యములో నిర్వహించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి వైద్య విజ్ఞాన ప్రదర్శన ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శనలు తిలకించారు.తెలంగాణ సంస్కృతులను,వృత్తి నైపుణ్యాలను,ఆధునిక కాలంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను విద్యార్థులు కన్నులకు కట్టినట్లు రూపొందించారు.విద్యార్థుల సృజనాత్మకతను చూసి మాజీ మంత్రి మురిసిపోయారు.శ్రద్ధగా ప్రదర్శన చూసి వివిధ విభాగాలలో విద్యార్థులు రూపొందించిన అంశాలును చూసి వారిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారు అని కొనియాడారు. ఇంత గొప్పగా వైద్య విజ్ఞాన ప్రదర్శన నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్ని అభినందించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్,ప్రేమ్ నాథ్ రెడ్డి,కంచ.రవి,శివ లక్ష్మణ్ మరియు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్,డాక్టర్ శారద,డాక్టర్.హరికృష్ణ,డాక్టర్ ప్రత్యూష, డాక్టర్.సిద్ధార్థ, డాక్టర్.మౌనిక,సత్తార్ సార్,నవీన్ కుమార్,షబానా మేడం, జనజ్వాల.రాధాకృష్ణ,గంధం.నాగరాజుతదితరులు పాల్గొన్నారు.


# బద్వేలు సమీపంలో 700 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత లారీ స్వాధీనం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ పట్టణానికి సమీపంలో గోపవరం మండలం శ్రీనివాసపురం రేషన్ బియ్యం స్వాధీనం మైదుకూరుకు చెందిన సూరిశెట్టి ప్రసాద్ కు చెందిన రేషన్ బియ్యం గా గుర్తింపు అక్రమ రైస్ తరలించడంలో సిద్ధహస్తుడు ....ఆ నియోజకవర్గంలో ఏ ఆ పార్టీ అధికారంలో ఉన్న.....ఆ పార్టీ నాయకులు అధికార యంత్రాంగం దాసోహం ఏం మాయ చేసాడో....కానీ ఇతను ఆడింది ఆటా పాడింది పాట .....మైదుకూరు నుండి చెన్నైకి తరలిస్తున్న 700 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు...సదరు వ్యాపారి లేవి కాంట్రాక్టర్ ముసుగు లొ అక్రమంగా బియ్యం తరలించేందుకు.... ముందుగానే ప్రణాలిక లో బాగంగా దక్కించుకున్న వైనం .....బియ్యం శాంపిల్స్ తీసిన పంపీన అదికారులు.





## ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

సి.వి.రామన్ ట్యాలెంట్ స్కూల్ ఆధ్వర్యములో అలరించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన. ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారు. సి. విరామన్ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్.మురళీధర్ ఆధ్వర్యములో నిర్వహించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి వైద్య విజ్ఞాన ప్రదర్శన ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శనలు తిలకించారు.తెలంగాణ సంస్కృతులను,వృత్తి నైపుణ్యాలను,ఆధునిక కాలంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను విద్యార్థులు కన్నులకు కట్టినట్లు రూపొందించారు.విద్యార్థుల సృజనాత్మకతను చూసి మాజీ మంత్రి మురిసిపోయారు.శ్రద్ధగా ప్రదర్శన చూసి వివిధ విభాగాలలో విద్యార్థులు రూపొందించిన అంశాలును చూసి వారిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారు అని కొనియాడారు. ఇంత గొప్పగా వైద్య విజ్ఞాన ప్రదర్శన నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్ని అభినందించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్,ప్రేమ్ నాథ్ రెడ్డి,కంచ.రవి,శివ లక్ష్మణ్ మరియు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్,డాక్టర్ శారద,డాక్టర్.హరికృష్ణ,డాక్టర్ ప్రత్యూష, డాక్టర్.సిద్ధార్థ, డాక్టర్.మౌనిక,సత్తార్ సార్,నవీన్ కుమార్,షబానా మేడం, జనజ్వాల.రాధాకృష్ణ,గంధం.నాగరాజుతదితరులు పాల్గొన్నారు.





# బద్వేలు సమీపంలో 700 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత లారీ స్వాధీనం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ పట్టణానికి సమీపంలో గోపవరం మండలం శ్రీనివాసపురం రేషన్ బియ్యం స్వాధీనం మైదుకూరుకు చెందిన సూరిశెట్టి ప్రసాద్ కు చెందిన రేషన్ బియ్యం గా గుర్తింపు అక్రమ రైస్ తరలించడంలో సిద్ధహస్తుడు ....ఆ నియోజకవర్గంలో ఏ ఆ పార్టీ అధికారంలో ఉన్న.....ఆ పార్టీ నాయకులు అధికార యంత్రాంగం దాసోహం ఏం మాయ చేసాడో....కానీ ఇతను ఆడింది ఆటా పాడింది పాట .....మైదుకూరు నుండి చెన్నైకి తరలిస్తున్న 700 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు...సదరు వ్యాపారి లేవి కాంట్రాక్టర్ ముసుగు లొ అక్రమంగా బియ్యం తరలించేందుకు....ముందుగానే ప్రణాలిక లో బాగంగా దక్కించుకున్న వైనం .....బియ్యం శాంపిల్స్ తీసిన పంపీన అదికారులు




# మా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి ...... కౌన్సిలర్ లలితమ్మ

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



బుధవారం:- ఆదోని పట్టణంలో నిన్న రాత్రి 1గంట ప్రాంతంలో 35వ వార్డు అమరావతి నగర్ కాలనీ హనుమంతు,కోదండ అనే రైతులకు సంభందించిన నాలుగు గడ్డివాములు అగ్ని ఆహుతై పూర్తిగా కాలియినట్లు వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ గత మూడు రోజులుగా మా వార్డు పరిధిలో రెండు సార్లు అగ్ని ప్రమాదాలు సంభవించడము చాలా దురదృష్టకరమైన సంఘటన అని లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.పశువులమేత నష్టపోయిన రైతులందరు కూడా బర్రె పాలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న కుటుంబాలని, వారు అప్పులు చేసుకుని వాములు వేసుకున్న పశువుల మేత అగ్ని ప్రమాదములో కోల్పోవడం జరిగిందని లలితమ్మ తెలిపారు.కావున ప్రభుత్వాధికారులు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే తగిన న్యాయంగా చేయాలని లలితమ్మ అధికారులను కోరారు.ఈ కార్యక్రమములో 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చిన్న, రాజా, మధు, పరుశురాం,తో పాటుగా రైతులు హనుమంతు, కోదండం, మధు, పరుశురాం,

# ప్రజా ప్రయోజనాల కొరకే అధికారులు పనిచేయాలి... జడ్పిటిసి పులికొండ నాయక్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




ప్రజా ప్రయోజనాల కొరకే ప్రభుత్వ అధికారులు పనిచేయాలని తుగ్గలి జడ్పిటిసి పులికొండ నాయక్ తెలియజేశారు.బుధవారం రోజున మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులందరూ పార్టీలతో సంబంధం లేకుండా ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రజలకు సేవలు అందించాలని ఆయన తెలియజేశారు.అర్హత కలిగిన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.గ్రామాలలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి పులికొండ నాయక్ అధికారులకు తెలియజేశారు.అనంతరం వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరై తమ నివేదికలను తెలియజేశారు. రైతులు తప్పనిసరిగా రబీ పంటకు సంబంధించి ఈ కేవైసీను చేయించుకోవాలని వ్యవసాయ అధికారి పవన్ తెలియజేశారు. అనంతరం సిడిపిఓ లలిత మాట్లాడుతూ 0-6 వయసుగల చిన్నారులు ఆధార్ ఎన్రోల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు. అనంతరం హౌసింగ్ ఏఈ విజయకుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ హౌసింగ్ 2014-19 సంవత్సరాలకు సంబంధించి బిల్లులు త్వరలోనే లబ్ధిదారుల ఖాతాలో జమవుతాయని ఆయన తెలియజేశారు.అనంతరం ఏపీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ మార్చి 8న గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ఆయన తెలియజేశారు.ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా శుద్ధ నీటి జల ప్లాంటును ప్రారంభిస్తారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఎర్ర నాగప్ప,వైస్ ఎంపీపీ మల్లికార్జున,ఎంపీడీవో విశ్వమోహన్, ఈఓఆర్డి శ్రీహరి,జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం,కో ఆప్షన్ నెంబర్ చాంద్ భాష,పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్,గోపాల్,రామకృష్ణ, రామాంజనేయులు ,అంగన్వాడి సూపర్వైజర్లు,గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం

## వార్షిక పరీక్షల కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మొదటి పేపర్ పరీక్ష సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కాలేజ్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రాల్లో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారు, సమయానికి పరీక్ష కేంద్రానికి పరీక్ష క్వశ్చన్ పేపర్లు చేరుకున్నాయా, పరీక్ష కేంద్రాల్లో ఇంకేమైనా వసతులు అవసరమో తెలుసుకొని విద్యార్థులు పరీక్ష ప్రశాంతంగా మరియు సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే అంద దివ్యాం గులు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి ఉన్నారు.

## ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్ కు స్వాగతం పలికిన రేణుకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**




తిరుపతి పట్నూలు వీధిలో స్థానికంగా గల శ్రీ రేణుక పరమేశ్వరి అమ్మవారి వార్షిక మహోత్సవం -2025 మార్చి 14 నుండి మార్చి 16 వరకు జరగనున్నాయి .ఈ నేపధ్యంలో ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రణీత్ ను వార్షిక మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు దిలీప్ అధ్యక్షతన ప్రణీత్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ శ్రీ రేణుక పరమేశ్వరి వారి మహోత్సవాలలో పాల్గొనడానికి ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెతెలియజేశారు. అలాగే తన శక్తి మేర మహోత్సవాలలో జరిగే అన్నదానానికి ఆలయ అలంకరణకు కావాల్సిన నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడిపై స్కూల్ సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం:దేవర మనోహర్

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం మని పిఠాపురంలో మార్చి 14వ తేది జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను విజయవంతం చేయాలని జనసేన చంద్రగిరి ఇంచార్జి దేవర మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం జనసేన చంద్రగిరి కార్యాలయంలో దేవర మనోహర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ...2019 నుంచి 2025 వరకు ప్రజా సమస్యల పై అనేక పోరాటాలు చేశాం అని ఆ పోరాట ఫలితంతో ఎన్డీయే కూటమి అధికారాన్ని చేపట్టింది అని తెలియజేశారు.అందరికీ అందుబాటులో ఉంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తాను అని స్పష్టం చేశారు.పిఠాపురంలో మార్చి 14వ తేది జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుగనున్నాయిఅని జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు.చరిత్రలో 100% స్ట్రైక్ రేట్ సాధించిన ఏకైక పార్టీ జనసేన అని వైసీపీని అదఃపాతాళం లోకి తొక్కుతాన్న మాట పవన్ కళ్యాణ్ నిలబెట్టుకున్నారని అన్నారు..ఆ తరువాత జనసేన నాయకులు చలో పిఠాపురం పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేనా రాష్ట్ర కార్యదర్శి సుభాసిని , మండల అధ్యక్షులు, ఇంచార్జ్ లు కిషోర్,వెంకట్ ,యువరాజ్ , నాని ,యువకిషోర్,రూపేష్ ,కిరణ్ ,రాకేష్ , వీరమహిలలు విజయనిర్మల ,మంజుల వాణి ,మండల నాయకులు ,జనసైనికులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయం చేద్దాం- భూసారం పెంచుదాం




**పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమలకుమారి**

**మాచర్ల, ఉదయం న్యూస్, మార్చి 05 :**

మాచర్ల మండలంలో వెలుగు ఆఫీస్ నందు జరిగిన మీటింగ్ లో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, డి ఆర్ డి ఏ, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ ఒకే చోట సమన్వయం తో ఐక్యమత్యంగా మీటింగ్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాబోయే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో అన్ని డిపార్ట్మెంట్ వారు కలిసి రైతులకు ఏ విధంగా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత అందుబాటులోకి తీసుకొని రావాలని చర్చించడం జరిగినది. అలాగే ముఖ్యంగా నవధాన్యాలు సాగు భూమికి ఎంతో బాగు అంటూ మార్చి, ఏప్రిల్, మే మాసాలలో, రైతులందరూ పీఎండిఎస్ పద్ధతిని అవలంబించి వారి పొలాలను సారవంతం చేసుకోవాలని, స్టేట్ యాంకర్ పర్సన్ రామచంద్రన్ పిలుపు నిచ్చారు. రైతులు 30 రకాల విత్తనాలతో తమ పలువులో పీఎండీఎస్ పద్ధతిని పాటిస్తే భూములు సారవంతం అవుతాయని, కలుపు నివారణ జరుగుతుంది, భూమిలో కర్బన శాతం పెరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్క రైతు ఈ పద్ధతిని కచ్చితంగా అవలంబించాలని డిపియం అమలకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల వారు కూడా ముందడుగు వేస్తూ రైతులకు మరింత అవగాహన కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన ఈ పీఎండీఎస్ పద్ధతిని ముందుకు తీసుకుని వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యాంకర్ పర్సన్ రామచంద్రన్, రైతులు, మండల వ్యవసాయ అధికారి లక్ష్మారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి.సురేష్, ఏపియం శ్రీనివాసరావు, మండల సమైఖ్య ఓ బి సరస్వతి,సి సి లు శోభారాణి, రామయ్య యన్ య ఫ్ ఎ లు యంటి, యూనిట్ ఇంచార్జ లు, ఐ సి ఆర్ పి లు,అందరు పాల్గొనటం జరిగింది.

# నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ B C F రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఎస్ ఎల్ బి సి టనెల్ కార్మికుల మరణాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి!.

ఇటీవల ఎస్ ఎల్ బి సి టనెల్ లో చిక్కుకుపోయిన 8 మంది కార్మికుల మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి .వెంటనే సమగ్ర విచారణ కమిషన్ వేసి కార్మికుల మృతికి కారణమైనటువంటి సంబంధిత మంత్రిని వెంటనే రాజీనామా చేయించాలి సంబంధిత అధికారులను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలి అదేవిధంగా చనిపోయినటువంటి కార్మికులకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలి వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి వారి పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇంటర్ డిగ్రీ అన్ని స్థాయిల విద్యార్థులకు ఉచిత విద్య అవకాశాలు కల్పించాలి అదేవిధంగా ఆ కార్మికులకు రావాల్సినటువంటి మరణానంతర బెనిఫిట్స్ కాలయాపన చేయకుండా వెంటనే వారి బకాయిలను వాళ్లకు చెల్లించాలని బీసీ ఫెడరేషన్ ( %దీజఖీ% ) రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహిళల విద్యార్థులకు భద్రత కల్పిస్తున్న జిల్లా షీ టీమ్:

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**

జిల్లాలోని విద్యాసంస్థలలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు, 5 పెట్టి కేసులు నమోదు.

వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 87126 56425 పిర్యాదు చేయండి.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

జిల్లాలో మహిళల విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది.

గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థిని, మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 3 కేసులు,5 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.



విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

జిల్లాలో విద్యాసంస్థల వద్ద షీ టీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుపరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్, 2023 అమలు సిద్దిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ఎన్సాన్ పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్చి క్వింటా 25 వేల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలి




## వరికపూడిశెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ధర్నా

## పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు వినతిపత్రం

**నరసరావుపేట, ఉదయం న్యూస్, మార్చి 05 :**

మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మరియు పలనాడు జిల్లా ప్రజల వరప్రసాదాయని అయినటువంటి వరికపుడిశెల ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించి, నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని పలనాడు జిల్లా రైతు సంఘాల మరియు ప్రజా సంఘాల సమన్వయ సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం అఖిలపక్ష రైతు సంఘాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ అరుణ్ బాబు కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై రాధాకృష్ణ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తున్నారని, రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు అప్పు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే, పంట అమ్మ బోయేసరికి గతం కంటే ధర సగానికి సగం పడిపోవడంతో రైతులు లబో,దిబోమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకొని క్వింటాకు 25 వేల రూపాయల చొప్పున మిర్చిని కొనుగోలు చేయటం జరిగితేనే భవిష్యత్తులో రైతు వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తాడని అన్నారు. లేకుంటే అప్పుల భారంతో రైతులు మరింత సంక్షోభంలో దిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పల్నాడు జిల్లా లో 100 గ్రామాలకు తాగునీరు, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే వరికపుడి శల ప్రాజెక్టు మూడుసార్లు శంకుస్థాపన జరిగిన, నేటికీ నిధులు కేటాయించక ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ప్రాజెక్టు కు నిధులు కేటాయించి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రెడ్ భాషా ,రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాంబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఏమాత్రం ఉపయోగపడే విధంగా లేదన్నారు. అన్నదాత సుఖీభవ కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే 20 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, కె ఎన్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్ కృష్ణ మాట్లాడుతూ, ఢిల్లీలో 13 నెలల పాటు సాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం మెడల వంచి వ్యవసాయాన్ని దెబ్బతీసే మూడు చట్టాలను వెనక్కి కొట్టారని, అయినా సరే మళ్లీ దొడ్డి దారిన అదే చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేసేందుకు చేసే ప్రయత్నాలను రైతాంగం ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, ఉపాధ్యక్షులు పెండ్యాల మహేష్, పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, మస్తాన్వలి, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు కంబాల కొండలు, పుల్లారెడ్డి, వెంకట్రావు గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# పెరవలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**మద్దికేర:ఉదయం న్యూస్:**

మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామం నందు వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం రోజున పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి రవి మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఏపీఎఫ్ఆర్ఎస్ హెూటల్ నందు తమ వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.రైతు వివరాలను నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆయన తెలియజేశారు.అదేవిధంగా రబీలో పంట నమోదు చేసుకున్న రైతులు తప్పకుండా ఈ కేవైసీను చేయించుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కలిసిన బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి విజయవాడలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కలిసి బద్వేల్ నియోజకవర్గం లోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల గురించి చర్చించారు. తెలుగుగంగ కాలువల మరమ్మతులు, చెరువుల అభివృద్ధి పనులు గురించి అలాగే బద్వేల్ పెద్ద చెరువును బ్రహ్మం సాగర్ నుండి ఎల్ఎస్పీ కాలువ ద్వారా నీరు విడుదల చేసి నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ పి చైర్మన్ ఈగ రమణారెడ్డి, కల్లూరు కృష్ణారెడ్డి, ఓ రమణారెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మే 4 వ నీట్ పరీక్షను నిర్వహించేందుకు అనువైన పరీక్ష కేంద్రాల పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పరిశీలించారు.**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయస్థాయిలో నిర్వహించే ఈ నీట్ పరీక్ష కోసం నేషనల్ టెస్టింగ్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం పరీక్ష కేంద్రాలలో గల గదుల సంఖ్య, పార్కింగ్ సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా ఫర్నిచర్ లను పరిశీలించారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పలు కాలేజీలను పరిశీలించారు. వీటిలోంచి అన్ని సౌకర్యాలతో కూడిన మూడు సెంటర్లను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ వెంట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, ఈడియం ఆనంద్ తదితరులు ఉన్నారు.

## ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కలిసిన బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి విజయవాడలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కలిసి బద్వేల్ నియోజకవర్గం లోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల గురించి చర్చించారు. తెలుగుగంగ కాలువల మరమ్మతులు, చెరువుల అభివృద్ధి పనులు గురించి అలాగే బద్వేల్ పెద్ద చెరువును బ్రహ్మం సాగర్ నుండి ఎల్ఎస్పీ కాలువ ద్వారా నీరు విడుదల చేసి నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ పి చైర్మన్ ఈగ రమణారెడ్డి, కల్లూరు కృష్ణారెడ్డి, ఓ రమణారెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సెట్కన్స్ ఎగ్జిబిషన్ లో ప్రథమ స్థానం పొందిన మోడల్ స్కూల్ పెబ్బేర్



**ఉదయం న్యూస్ వనపర్తి**

ఈరోజు వనపర్తి జిల్లా స్థాయిలో వేస్ట్ టు వెల్త్ అనే అంశంలో భాగంగా నేషనల్ గ్రీన్ కార్ప్ ఆధ్వర్యంలో జరిగిన హెట్కుడ్రో ఎలక్ట్రిసిటీ థీమ్ తో మోడల్ స్కూల్ పెబ్బేర్ ప్రథమ స్థానం పొంది మూడు వేయిల రూపాయల క్యాష్ ప్రెట్కజ్ ను ధ్యాన్ అద్వెట్కత్,నిఖిలేశ్ ,గోపికృష్ణ లు అందుకోవడం జరిగింది.విద్యార్థులను,గెట్కడ్ టీచర్ హేమలత ను సెట్కన్స్ అధ్యాపకులు చిన్న గోపాల్ ,ఫకీరయ్యా,వేణు, డా.నాగరాజులను ప్రిన్సిపాల్ డా.తూర్పింటి.నరేశ్ కుమార్ అభినందించారు.

# అధికారులు సమయపాలన పాటించాలి... ఎంపీపీ ఎర్ర నాగప్ప

## సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకుంటాం.




తుగ్గలి:ఉదయం న్యూస్: మండలంలో విధులు నిర్వహించే అధికారులు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎర్ర నాగప్ప తెలియజేశారు. బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవడంతో ఎంపీపీ ఎర్ర నాగప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల స్థాయి అధికారులకు ముందస్తు సమాచారం అందించినా కూడా మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదాలపై ఆర్ అండ్ బి అధికారులతో చర్చించాలని ప్రత్యేకంగా సర్క్యులర్ ను అందజేసిన కూడా వారు సమావేశాలకు హాజరు కాలేదని ఆయన తెలియజేశారు.మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి గ్రామ ప్రథమ పౌరులు సర్పంచులు సహకారం అందించాలని ఆయన తెలియజేశారు.వేసవికాలం ప్రారంభం కావడంతో గ్రామాలలో నీటి సమస్యలు ఏవైనా ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా గ్రామాలలో ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఆయన తెలియజేశారు. అధికారులు ,ప్రజాప్రతి నిధులు గ్రామ ప్రజల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలను రూపొందించాలని ఎంపీపీ ఎర్ర నాగప్ప తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి,ఎంపీడీవో విశ్వమోహన్,ఈఓఆర్డి శ్రీహరి,ఏపీఎం రాధాకృష్ణ,ఎంఈఓ మాలతి, ఏపీవో హేమ సుందర్,హౌసింగ్ ఏఈ విజయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పునర్విభజన రాజకీయం !

దక్షిణాదిలో బిజెపి పెద్దగా పట్టు సాధించలేకపోతోంది. తమిళనాడు, కేరళలో అడుగు పెట్టడమే కష్టంగా ఉంది. గత దశాబ్దంగా ఎంతగా ప్రయత్నించినా ఒక్కసీటు సాధించడం కష్టంగా మారుతోంది. ఈ క్రమంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరిగే బదులు తగ్గుతాయన్న ఆందోళన ఇప్పుడు దక్షిణాది నేతల్లో కలవరానికి గురి చేస్తోంది. 2011 జనాభా లెక్కలు తీసుకుంటే, అప్పటికీ ఇప్పటికీ దక్షిణాదిలో జనాభా తగ్గింది. ఈ లెక్కన సీట్లు పెరగాల్సింది పోయి తగ్గే ప్రమాదం ఉంది. ఇదే విషయమై ప్రధానంగా తమిళనాడు సిఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పిల్లలను కనాలని నవదంపతులకు పిలుపునివ్వడం కూడా జరిగింది. రాజ్యాంగ బద్దంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు జరిపించాలి. మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రాల్లో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాది మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలని ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. అందువల్ల సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం ఎంపిల సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు చేస్తూ ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్వ్య భజన ప్రక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. దీంతో ఇప్పటి వరకు ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంది. ఈ సమయంలో గందరగోళం చెలరేగుతోంది. ఉన్నసీట్లు తగ్గిస్తే తమకు పార్లమెంటులో పట్టు లేకుండా పోతోందన్న ఆందోళన మొదలయ్యింది. నిజానికి ఇదో కీలకమైన అంశం. విధాన నిర్ణయం కూడా. ఇలాంటి కీలకాంశాలపై పారదర్శకంగా సమగ్రంగా చర్చ జరగాలి. దక్షిణాది నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ కేంద్రం మాత్రం స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా చూడడం కేంద్ర ప్రభుత్వ విద్యుక్త ధర్మం. ఎలాగూ దక్షిణాదితో వచ్చే లాభం లేదు కనుక సీట్లు తగ్గిస్తే మంచిదన్న కుత్సిత ఆలోచన ఉన్నా ఉండొచ్చు అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి బిజెపి యత్నిస్తోందని అనేక ఆరోపణలు సైతం ఉన్నాయి. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్దంగా పద్ధతి ప్రకారమే జరగడానికి చర్యలు అవసరం. నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదని స్టాలిన్ విమర్శ చేస్తున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా కోరుతున్నారు. దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానించారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతున్న వేళ ఈ ఆందోళనకు స్పష్టత రావాల్సి ఉంది. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ప్రగతిని సాధించాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికి 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింది ని అంచనా వేశారు . అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ ప్రక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది.

# విద్యుత్ బిల్లుల భారం

విజయవాడ:ఆంధ్రప్రదేశ్ విద్యుత్ వినియోగదారులపై కొత్త సర్దుబాటు భారం మొదలైంది. ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి అమోదంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ.6వేల కోట్ల సర్దుబాటు ఛార్జీల వసూలు మొదలైంది. వచ్చే నెలలో మరో సర్దుబాటు భారం మొదలు కానుంది. పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం పిలుపునిచ్చింది.ఆంధ్రప్రదేశ్‌లో డిసెంబర్ నెల విద్యుత్ బిల్లులతో కొత్త సర్దుబాటు భారం మొదలైంది. ఏపీ ఈఆర్సీ ఆమోదంతో రూ. 6072 కోట్ల వసూళ్లను విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రారంభించాయి. కొత్త సర్‌ఛార్జీలతో విద్యుత్ బిల్లులు గణనీయంగా పెరిగాయి. ప్రస్తుతం ఏపీలో మూడు రకాల సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నారు. వచ్చే నెల నుండి మరో సర్దుపోటు పడనుంది. మొత్తం 15,484 కోట్ల రూపాయల విద్యుత్ భారం రాష్ట్ర ప్రజలపై పడనుంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలల తిరగకముందే 15,484 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనుంది. 2022 -23 సంవత్సరాల్లో వినియోగించుకున్న విద్యుత్ పై 6072 కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీల వసూలు మొదలైంది. నెల నుండి 2023



-24 సర్దుబాటు చార్జీ 9412 కోట్ల రూపాయల భారం పడనుంది.2014-19 ట్రూ అప్ చార్జీలుగా గత నెల బిల్లులపై 40 పైసలు సర్దుబాటు చార్జీ వసూలు చేస్తున్నారు. తాజాగా మూడవ సర్దుబాటు చార్జీ బిల్లులో వేశారు, వచ్చేనెల 4వ సర్దుబాటు చార్జీ కలపటానికి రంగం సిద్ధం అయ్యింది. సర్దుబాటు ఛార్జీలతో ఈ నెల బిల్లులలో 10 శాతం నుండి 30 శాతం వరకు బిల్లులు పెరిగాయి. విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు ఛార్జీల భారంపై పోరాటాలకు సీపీఎం సిద్ధం అవుతోంది. అజిత్ సింగ్ నగర్‌లోని లింగం వెంకటలక్ష్మి కి మొత్తం రూ.958 బిల్లు రాగా, అందులో రూ.282 30%)2022-23 సర్దుబాటు చార్జీగా పేర్కొన్నారు. బిల్లులో వినియోగించిన విద్యుత్ ఛార్జీలు 30 శాతం ఉంటే సర్దుబాటు చార్జీలు, అదనపు చార్జీలు 70 శాతం ఉంటున్నాయి.

ఈ సర్దుబాటు చార్జీల పాపం పాలక పార్టీలన్నింటిదని, కేంద్రంలోని బీజేపీ, గతంలో పాలించిన వైసిపి, నేడు పాలిస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు వీటికి బాధ్యత వహించాలని సీపీఎం డిమాండ్ చేసింది. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని, తగ్గిస్తామని మాట ఇచ్చిన కూటమి మాట తప్పి ప్రజలను వంచించిందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేయాల్సిన బాధ్యత కూటమిపై ఉండగా ,భారం మోపి చేతులు దులుపుకోవడం సరికాదని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ధరలు యూనిట్ 12 రూపాయల నుండి క్రమంగా రెండు రుపాయలకు తగ్గాయని చెబుతూనే, ఛార్జీలు మాత్రం తగ్గించకుండా పెంచడం అన్యాయమంటున్నారు. అదానీ వద్ద నుండి వందలాది కోట్ల రూపాయలు ముడుపులు తీసుకుని, ప్రజలపై భారాల మోపే ఒప్పందాలను బిజెపి, వైసిపి పార్టీలు చేశాయని, ఆ ఒప్పందాలను రద్దు చేయకుండా తెలుగుదేశం, జనసేన వారితో కుమ్మక్కు అవుతున్నాయని సీపీఎం నాయకుడు చిగురుపాటి బాబురావు ఆరోపించారు.విద్యుత్ ఛార్జీల భారంలో బీజేపీ, వైసీపీ, తెలుగుదేశం, జనసేనలు ఉన్నాయని బడా కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలు వలనే విద్యుత్ చార్జీలు పెరుగుతున్నాయని ఆరోపించారు. పెరిగిన విద్యుత్ చార్జీలపై ప్రజలు గళం విప్పాలి. కేంద్ర, రాష్ట్ర పాలకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన వైసీపీ పాపాన్ని గమనించాలని, మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీల భారాన్ని నిలిపివేయాలని, అదానీ, జగన్, కేంద్ర ప్రభుత్వ కుంభకోణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# జనవరి నుంచి ఆ రెండు పథకాలు

ఏలూరు:ఏపీ ప్రభుత్వం దూకుడు మీద ఉంది. సంక్షేమ పథకాల అమలుపై ఫుల్ ఫోకస్ పెట్టింది. తాజాగా రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. అటు కొత్త పింఛన్ల విషయంలో ఎలా ముందుకెళ్లాలో ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈనెల నాలుగో తేదీన జరగాల్సిన మంత్రివర్గ సమావేశం.. ఒకరోజు ముందుగానే జరగనుంది. అయితే దీనికి ఎంతగానో ప్రాధాన్యత సంతరించుకుంది. క్యాబినెట్ భేటీలో కీలక అంశాలను చర్చించనున్నారు. వాటికి ఆమోద ముద్ర వేయనున్నారు. ఇటీవల కాకినాడ పోర్ట్ లో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడిన సంగతి తెలిసిందే. డిప్యూటీ సీఎం పవన్ ఆ బియ్యాన్ని పరిశీలించారు. వెనుక ఉన్న మాఫియాను పూర్తిగా నియంత్రించాలని భావిస్తున్నారు. దీంతో క్యాబినెట్లో బియ్యం అంశం చర్చకు వచ్చే అవకాశం ఉంది. రేషన్ బియ్యం పక్కదారిపై ప్రభుత్వం సీరియస్ చర్యలకు దిగే ఛాన్స్ కనిపిస్తోంది. దీనికిగాను ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించే అవకాశం ఉంది.ఎట్టి పరిస్థితుల్లో జనవరి నాటికి కొత్త రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మూడు లక్షల మందికి రేషన్ కార్డులు అందించాలని భావిస్తోంది. అయితే పాత రేషన్ కార్డులను సైతం కొత్తగా డిజైన్ చేసి అందించాలని చూస్తోంది. జనవరి 2 నాటికి జన్మభూమి 2 కార్యక్రమం నిర్వహించాలని భావిస్తోంది. అందుకు సంబంధించి విధివిధానాలను సైతం రూపొందిస్తోంది. దీనిపైన మంత్రివర్గ సమావేశంలో చర్చించనుంది ప్రభుత్వం. జన్మభూమి కార్యక్రమంలో నే కొత్త రేషన్ కార్డులతో పాటు ఇతరత్రా సంక్షేమ పథకాలు ఇవ్వాలని భావిస్తోంది.ఇప్పటికే అన్నదాత సుఖీభవకు బడ్జెట్లో నిధులు కేటాయించింది ప్రభుత్వం. సంక్రాంతి నాటికి రైతుల ఖాతాలో 20వేల రూపాయలు వేయాలని భావిస్తోంది. దానిపైన క్యాబినెట్లో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై ఇప్పటికే విధివిధానాలను రూపొందించారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఈ పథకాన్ని పరిశీలించి కీలక ప్రతిపాదనలతో ఒక నివేదిక తయారు చేశారు. దానిపై క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. ఒక నిర్ణయం తీసుకుంటారు. ప్రధానంగా కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం తరలింపు, అదాని నుంచి ముడుపులు తీసుకోవడం వంటి అంశాలపై సైతం క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉంది. అయితే ఈ నెల 4న జరగాల్సిన క్యాబినెట్ సమావేశం.. ఒకరోజు ముందుగానే నిర్వహిస్తుండడం విశేషం.

# కాశీ, మధురతో సరిపుచ్చేస్తారా....

ప్రస్తుతంతో పోల్చుకుంటే గతం చాలా భయంకరంగా ఉందనేది నిజం. ఇప్పుడు రాజులు, రాజ్యాలు పోయాయి. ప్రపంచాన్ని కుదించేసి, ప్రజాస్వామ్యం పరుగులు పెడుతోంది. ప్రపంచాన్ని ఏలిన బ్రిటన్, అమెరికా లాంటి దేశాలను కూడా పాలించే స్థాయికి భారతీయులు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో బాబ్రీ మసీదు ఉన్న స్థలంలో రామమందిరాన్ని నిర్మించిన తర్వాత.. కాశీ, మధురలోని మరో రెండు ఆలయాలను శాంతియుతంగా విముక్తి చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కోశాధికారి గోవింద్ దేవ్ గిరి మహారాజ్‌తో పాటు చాలా మంది హిందూ వాదులు అన్నారు.ఆ సందర్భంగానే గోవింద్ దేవ్ గిరి మాట్లాడుతూ.. కాశీ, మధుర దేవాలయాలను శాంతియుతంగా విముక్తి చేసిన వెంటనే, విదేశీ ఆక్రమణదారులు ధ్వంసం చేసిన దేవాలయాలను హిందూ సమాజం మరచిపోతుందని స్పష్టం చేశారు. దాదాపు 3 వేల 500 దేవాలయాలు విదేశీ దాడుల్లో నేలమట్టం అయ్యాయనీ.. అయినప్పటికీ, ఈ మూడు దేవాలయాలు శాంతియుతంగా కలిసిపోయిన తర్వాత, ఏ ఇతర దేవాలయాల వైపు చూడమని హామీ ఇచ్చారు. “మనం గతంలో కాదు, భవిష్యత్తులో జీవించాలి” అని కూడా గోవింద్ దేవ్ గిరి వెల్లడించారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో గోవింద్ దేవ్ గిరి మహారాజ్ మాట్లాడుతూ.. నా దేశం మారిపోయిందని అన్నారు. “గతం అంతా మరచిపోతాం” అని కూడా అన్నారు. కాశీ, మధురలోని దేవాలయాలను హిందువులకు అప్పగించాలని కూడా ఆయన ముస్లిం సమాజాన్ని కోరారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదుకు సంబంధించిన సర్వే నివేదికలో.. పురాతన హిందూ దేవాలయ అవశేషాలపై మసీదు నిర్మించారిని భారత పురావస్తు శాఖ రిపోర్ట్ ఇచ్చిన కొన్ని రోజుల తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు. అయితే, ఇటీవల లోక్‌సభ ఎన్నికల నుండీ దీనికి విరుద్ధంగా బిజెపి నేతల వ్యాఖ్యలు చేస్తున్నారు.ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యానాథ్ అయితే దాదాపు అన్ని వేదికలపై దేవాలయాల పున:స్థాపన నినాదాన్ని ఎత్తుకుంటున్నారు. ఇటీవలి మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల సందర్భంలోనే ఇదే అంశాన్ని లేవనెత్తారు. ఈ క్రమంలోనే, ఉత్తర్ ప్రదేశ్‌లోని సంభల్‌లో షాహీ జామా మసీదు విషయంలో స్థానిక కోర్టు సర్వేకు అనుమతి ఇచ్చింది. అది అక్కడ మత వివాదానికి దారి తీసింది.ఈ తాజా వివాదం గురించి రాజ్యసభ ఎంపీ, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడైన కపిల్ సిబల్ కూడా ఘాటుగా స్పందించారు. ఈ దేశం ఎటు వెళ్తుంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ విభజనను సృష్టించడానికి తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయనీ.. దేశాన్ని ఎటు తీసుకెళ్తున్నామో అర్థమవుతుందా అంటూ ప్రశ్నించారు. ఇలాంటి విభజన రాజకీయాలు ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు.నిజానికి, ఇలాంటి ప్రశ్నలు సామాన్యుల నుండీ మేధావుల వరకూ చాలా మంది మెదడును తొలిచేస్తున్న ప్రశ్నలే. అందులోనూ, అజ్మీర్ దర్గాను భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుండీ ఇప్పటి ప్రధాని నరేంద్ర మోడీ వరకూ అందరూ గౌరవించే వారే. ఆ దర్గాకు దేశ ప్రధానమంత్రి హోదాలో మోడీ కూడా చాదర్‌ను పంపించారు. అలాంటి చారిత్రక ప్రాధాన్యత ఉన్న కట్టడం విషయంలో వివాదాన్ని సృష్టించడం, దాని నుండి రాజకీయ లబ్దిని పొందడం అనేది ఆందోళన కలిగించే విషయం అన్నది చాలా మంది చెబుతున్న మాట.ఎవరి పేరుతో అయితే ఈ దర్గా ఉందో.. ఈ మొయినుద్దీన్ చిస్తీ 13వ శతాబ్దానికి చెందిన సూఫీ సన్యాసి, తత్వవేత్త. మొయినుద్దీన్ మరణించిన తర్వాత ఆయన్ను గొప్ప సాధువుగా అందరూ పరిగణించారు. ముయిన్ అల్-దీన్ దర్గాను 1236 మార్చిలో నిర్మించారు. ఇది తర్వాత శతాబ్దంలో అత్యంత గౌరవనీయమైన ప్రదేశంగా మారింది. అప్పటి నుండీ అన్ని సామాజిక వర్గాలు దీన్ని గౌరవిస్తూ వచ్చారు. ఈ సమాధిని ఈ యుగంలోని అత్యంత ముఖ్యమైన సున్నీ పాలకుల గౌరవంగా చూసుకున్నారు. మొఘల్ చక్రవర్తి అక్బర్ తన పాలనా కాలంలో పద్నాలుగు సార్లు ఈ దర్గాను సందర్శించినట్లు చరిత్ర చెబుతోంది. 1566లో తన హిందూ భార్య మరియం-ఉజ్-జమానీతో కలిసి, వారికి బిడ్డలు పుట్టాలనే ఆశతో.. చెప్పులు లేకుండా ఈ సమాధికి తీర్థయాత్ర చేసినట్లు తెలుస్తోంది.మధ్యయుగ కాలం నుండి ముస్లింలతో పాటు భారీగా హిందువులు కూడా ఈ స్థలాన్ని సందర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. బరోడా మహారాజు 1800 సంవత్సరంలో దర్గాపై కవచాన్ని నిర్మించారు. ప్రస్తుతం, మొయినుద్దీన్ చిస్తీ సమాధి భారత ఉపఖండంలోని సున్నీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన సందర్శనా స్థలాలలో ఒకటి. భారత ఉపఖండం నలుమూలల నుండి వందల, వేల మంది ప్రజలు ఇక్కడకు వస్తుంటారు. 2019లో, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ స్వచ్ఛ భారత్ అభియాన్ కింద దర్గా కాంప్లెక్స్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించింది. 2015లో, మొయినుద్దీన్ చిస్తీ 808వ ఉర్స్‌లో ముస్లిం మతపెద్దలతో జరిగిన కార్యక్రమంలో.. అజ్మీర్ షరీఫ్ దర్గాలో సమర్పించిన ‘చాదర్’ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందించారు.ఎంతో చరిత్ర ఉన్న ఈ దర్గా పలు వివాదాలకు కూడా కేంద్రంగా ఉంది. 1992 అజ్మీర్ రేప్ కేసు నుండీ.. 2007లో టిఫిన్ క్యారియర్ బాంబు ఘటన వరకూ ఈ ప్రదేశం పాపులర్ అయ్యింది. రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనల తర్వాత జనాలు గుమ్మిగూడిన ప్రదేశంలో బాంబు పేలింది. ఈ పేలుడులో ఏడుగురు చనిపోగా, 17 మందికి తీవ్రగాయాలయ్యాయి.

# పీఏల దగ్గరే... అంతా కేసుల ఉచ్చు

శ్రీకాకుళం:రాజకీయ నాయకులకు వ్యక్తిగత కార్యదర్శులు ఎంతో కీలకం. నేతల డెయిలీ రొటీన్, ఇతరాత్ర వ్యవహారాలన్నీ ఆ పీఏలే చూస్తుంటారు. అందుకే నాయకుల రాజకీయ జీవితంలో పీఏలు భాగమవుతుంటారు. సాధారణంగా ఆ పీఏలకు తెలియకుండా నేతల జీవితాల్లో ఏదీ జరగదు. అందుకే ఆ పీఏలను టార్గెట్ చేస్తూ గత ప్రభుత్వంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ నేతల గుట్టు బయటపెట్టడానికి కూటమి ప్రభుత్వం స్కెచ్ గీస్తున్నట్లు కనిపిస్తుంది.తాజాగా మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ వద్ద గతంలో ప్రభుత్వ పీఏగా చేసిన గొండు మురళి ఆస్తులపై ఏసీబీ రైడ్స్ నిర్వహించింది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో శాఖ, శ్రీకాకుళం జిల్లాలో మొత్తం ఆరు చోట్ల సోదాలు నిర్వహించారు ఏసీబీ అధికారులు. కృష్ణ దాసు ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా ఉన్న సమయంలో సుదీర్ఘకాలం ఆయన వద్ద మురళీ పీఏగా పని చేశారు. కృష్ణ దాస్‌కి సన్నిహితుడిగా మెలిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు తన మాతృశాఖ అయిన వైద్య ఆరోగ్యశాఖలోకి వెళ్లిపోయారు.ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని బుడితి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఓ సాధారణ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మురళీ ఆస్తుల వివరాలు చూస్తే కళ్లు తిరిగాల్సిందే. గొండు మురళికి చెందిన 20 ఎకరాలకు పైగా భూమి, విశాఖ, శ్రీకాకుళం సహా పలు ప్రాంతాల్లో పలు ప్లాట్లు, ఫ్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు, కిలో బంగారు ఆభరణాలు, 11.36 కిలోల వెండి వస్తువులు తదితరాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి మార్కెట్ విలువ రూ.70 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేశారు. ఆ ఆస్తులు మురళీ అక్రమార్జనా? లేకపోతే ఆయన ఎవరికైనా బినామీనా అన్న దానిపై విచారణ జరుగుతుందంట.ఇప్పటికే మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసు భూ రికార్డుల దహనం కేసులో నిందితుల కోసం పోలీసులు వేట కొనసాగిస్తున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఆయన పీఏలు శశికాంత్, తుకారం ఇళ్లలో సోదాలు చేసి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. పీఏ శశికాంత్ ఇంట్లో భారీగా దస్త్రాలు గుర్తించిన పోలీసులు.. నాలుగు బాక్సుల్లో కీలక దస్త్రాల స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ భయంతో పెద్దిరెడ్డి అధికారిక పీఏ తుకారాం ఇప్పటికే విదేశాలకు పారర్ అయినట్లు తెలుస్తోంది.మరో వైసీపీ నేత, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ కోసం పోలీసులు గాలిస్తున్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సంబంధించిన కేసులో అవినాశ్‌రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డి పరారీలో ఉన్నాడు. అతను దాఖలు చేసుకున్న ముందుస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. అతను అప్పటి ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్, అనిత, మంద కృష్ణమాదిగ, షర్మిల తదితరులపై వైసీపీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో అసభ్యకర పోస్టులు పెట్టారు. వాటిపై అందిన ఫిర్యాదుల మేరకు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ వర్రా రవీంద్రరెడ్డి, సజ్జల భార్గవ్‌రెడ్డి మరికొందరిపై పులివెందులలో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. అదే కేసులో బండి రాఘవరెడ్డి నిందితుడిగా ఉన్నాడు.ఆ క్రమంలో నేతల పీఏల వ్యవహారం పొలిటికల్ సర్కిల్స్‌లో హాటా టాపిక్‌గా మారింది. నేతల గురించి అన్ని విషయాలు తెలిసిన పీఏలను వ్యూహాత్మకంగానే టార్గెట్ చేస్తున్నారని.. వారిని టార్గెట్ చేసి పెద్ద చేపలకు గాలం వేయడానికి స్కెచ్ గీస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# 80 శాతం పైగా జనరల్ కేటగిరీ ప్రొఫెసర్లే

న్యూఢిల్లీ: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ల అధ్యాపకులలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు చాలా తక్కువ శాతం ఉన్నారు. వీటిల్లో దాదాపు 80 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందిన అధ్యాపకులే బోధిస్తున్నారని ఆర్‌టిఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్ - సమాచార హక్కు) ద్వారా వెల్లడైంది. రెండు ఐఐటిలు, మూడు ఐఐఎంల్లో అయితే జనరల్ కేటగిరీ వాటా 90శాతానికి మించిపోయింది. మరో ఆరు ఐఐటిల్లో, నాలుగు ఐఐఎంల్లో జనరల్ వాటా 80-90 శాతం మధ్య వుందని సమాచార హక్కు ద్వారా అందిన సమాచారం తెలియజేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఐఐటి, ఐఐఎంల సంస్థల నుంచి తీసుకున్న సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఐఐటి, ఐఐఎంల తోపాటు ఇతర విద్యా సంస్థల్లో అధ్యాపకుల పోస్టుల కోసం కేంద్రం రిజర్వేషన్లను కల్పించింది. ఓబిసిలకు 27 శాతం, ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లు ఇచ్చారు. వెనుకబడిన తరగతుల వారికి కేంద్రం అవకాశాలు కల్పించినా ఆచరణలో అవి అమలు కావడం లేదు. ఇండోర్ ఐఐఎంలో 109 పోస్టుల్లో 106 పోస్టులు జనరల్ కేటగిరీలోని వారితోనే నడుస్తున్నాయి. ఈ ఐఐఎంలో ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన అధ్యాపకులే లేరని ఆర్‌టిఐ తెలిపింది. ఇక ఉదరుపూర్‌లో కూడా 90 శాతానికి పైగానే, ఐఐఎం లక్నోలో కూడా 95 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందినవారే అధ్యాపకులుగా ఉన్నారు. ఆరు ఐఐఎంలను పరిశీలించిన్లటైతే ఒక్క ఎస్‌టి కేటగిరికి చెందిన అధ్యాపకులు కూడా లేరు. బెంగళూరు ఐఐఎంలో 85 శాతానికిపైగా జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. అందుకే రిజర్వేషన్లకు తగ్గట్టుగా అధ్యాపకుల్ని నియమించాలని అక్కడ నిరసనలు జరిగాయి. ఐఐటి ముంబయి, ఐఐటి ఖరగ్‌పూర్‌లలో 700కి పైగా అధ్యాపక పోస్టుల్లో 90 శాతం పదవుల్లో జనరల్ కేటగిరిగికి చెందిన వ్యక్తులే ఉన్నారు. మండీ, గాంధీనగర్, కాన్పూర్, గౌహతి, ఢిల్లీ ఐఐటిల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. 80-90 శాతం మేర జనరల్ కేటగిరీ వారే అధ్యాపకులుగా ఇక్కడ ఉన్నారు. మొత్తంగా 13 ఐఐఎంల్లో 82.8 శాతం మంది అధ్యాపకులు జనరల్ కేటగిరీ వారు వుండగా, కేవలం 5 శాతం ఎస్‌సి, ఒక శాతం ఎస్‌టి, 9.6 శాతం మంది ఓబిసి, ఆర్థికంగా బలహీనపడిన వర్గాలు (ఇబిసి), వికలాంగుల కోటాలకు చెందినవారు అధ్యాపకులుగా ఉన్నారు. 1 ఐఐటిలో 80 శాతం జనరల్ కేటగిరీ, 6 శాతం ఎస్‌సి, 1.6 శాతం ఎస్‌టి, 11.2 శాతం ఓబిసి, ఇబిసి, వికాలాంగుల కోటాలకు చెందిన అధ్యాపకులు ఉన్నారు. మొత్తంగా ఐఐటిల్లో గానీ, ఐఐఎంల్లో గానీ ఇంచుమించుగా ఇదే గణాంకాలు ఉన్నాయి.దేశవ్యాప్తంగా ఐఐటి, ఐఐఎంలన్నింటిలో ఇదే పరిస్థితి నెలకొందని కూడా చెప్పలేమని ఆర్‌టిఐ పేర్కొంది. పాట్నా ఐఐటి అధ్యాపకుల్లో 38 శాతం ఓబిసి, ఎస్సీలు 22 శాతం, ఎస్‌టిలు 13 శాతం, జనరల్ కేటగిరీ 12 శాతం మందే ఉన్నారు. భిలారు, ఇండోర్ ఐఐటిల్లో 50 శాతం మంది జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. జమ్మూలో 51 శాతం జనరల్ కేటగిరీ, 19 శాతం ఎస్‌సి, 5 శాతం ఎస్‌టి, 23 శాతం ఓబిసి, 2 శాతం ఇతర కేటగిరీలకు చెందిన వారు అధ్యాపకులుగా ఉన్నారు. ఏడు ఐఐఎంల్లో 256 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆర్‌టిఐ డేటా తెలిపింది. ఈ పోస్టుల్లో ఓబిసి కేటగిరీకి చెందినవి 88, 54 ఎస్‌సి, 30 ఎస్‌టి కేటగిరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక ఐఐటిల్లో 1,557 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 451 ఓబిసి, 234 ఎస్‌సి,, 129 ఎస్‌టి పోస్టులు ఉన్నాయని ఆర్‌టిఐ తెలిపింది.

# నెంబర్ వన్, నెంబర్ 2లకు ఏమైంది

### కల్వకుంట్ల ఫ్యామిలీలో ఏం జరుగుతోంది



హైదరాబాద్:వలసలతో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్‌లో ముఖ్యనేతలు కూడా కనిపించకుండా పోవడం విచిత్రంగా తయారైంది. పొలిటికల్‌గా బ్యాడ్ టైమ్ అంటే ఎలా ఉంటుందో బీఆర్ఎస్ ప్రత్యక్షంగా చవిచూస్తుందిప్పుడు. పదేళ్లు రాజ్యాధికాం చెలాయించి అధికారం శాశ్వతం అన్నట్లు వ్యవహరించిన గులాబీనేతలను అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బిక్కచచ్చిపోయేలా చేశాయి. ఇకఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ఖాతా తెరవడం కాదుకదా.. సగం స్థానాల్లో డిపాజిట్లు కూడా దక్కించుకోలేక అంపశయ్యపైకి ఎక్కింది. ఆ ప్రభావంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమై.. జనానికి కనిపించడమే మానేశారు.ఒక్కసారి అసెంబ్లీలో కనిపించి మాయమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కారు స్టీరింగ్ వదిలేశారు. కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సడన్‌గా కొంతకాలం పాలిటిక్స్ నుంచి బ్రేక్ తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఇలా గులాబీ పార్టీలో నెంబర్ వన్, నెంబర్ టూలు ఇద్దరూ పార్టీ కార్యక్రమాలకు దూరమవ్వడంతో ఇక ఆ పార్టీకి హరీష్‌రావు, కవితలు ఇద్దరే దిక్కయ్యే పరిస్థితి కనిపిస్తుంది.గెలిచిన 39 మంది ఎమ్మెల్యేలను కూడా గులాబీ పార్టీ కాపాడుకోలేకపోతుంది. సిట్టింగ్ కంటోన్మెంట్ స్థానం బైపోల్స్‌లో కారు పార్టీకి దూరమైతే .. గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కారు జర్నీ తమ వల్ల కాదంటూ కాంగ్రెస్ బాట పట్టేశారు. దాంతో ప్రస్తుతం అసెంబ్లీలో బీఆర్ఎస్ బలం 28 మందికి పడిపోయింది. వారిలో ఎంత మంది లాయల్‌గా ఉంటారన్నదానిపై పార్టీ శ్రేణులకే క్లారిటీ లేదంట. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని చూస్తున్న కార్యక్రమాలు కూడా అట్టర్ ఫ్లాప్ అవుతుండటం ఆ పార్టీ మనుగడనే ప్రశ్నార్ధకం చేస్తున్నాయంటున్నారు.తెలంగాణలో అధికారంలో ఉన్న పదేళ్లలో ఎన్నడూ తలవనైనా తలవని దీక్షా దివస్ కు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత దానికి ఎక్కడ లేని ప్రాధాన్యతా ఇచ్చింది. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు.. సావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చుకున్నామని చెప్పుకునే కేసీఆర్.. తాను దీక్ష చేశానని చెప్పుకునే రోజును ఎప్పుడూ తలచుకోలేదు. పార్టీ అధికారం కోల్పోయిన తరువాత, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కారణమైన తెలంగాణ పేరును కూడా పార్టీకి దూరం చేశాక.. ఆయనకు దీక్షా దివస్ గుర్తుకొచ్చింది.జాతీయ రాజకీయాలపై మక్కువ పెంచుకున్న గులాబీబాస్ ఢిల్లీ పీఠంపై కన్నేసి పార్టీ పేరులోంచి తెలంగాణను తీసేశారు. తెలంగాణ సాధన కోసం 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం సాగించిన టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చేశారు. ఆ మార్పుతోనే తెలంగాణ సెంటిమెంట్ గులాబీ పార్టీకి దూరమైంది. బీఆర్ఎస్ పేరుతో ఎన్నికలకు వెళ్లి అధికారాన్ని కోల్పోయింది. ఇప్పుడు విపక్ష పాత్రలో కూడా ఆ పార్టీ అనుకున్న స్థాయిలో పెర్ఫార్మ్ చేయలేకపోతోంది. తమ పార్టీ గతంలో చేసిన త్యాగాలు, పోరాటాలను ప్రజలకు గుర్తు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించిన నవంబర్ 19వ తేదీని దీక్షా దివస్ పేర ఘనంగా నిర్వహించాలని చూసింది. రాష్ట్రం నలుమూలలా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు, అమర వీరుల స్మారక చిహ్నాల వద్ద సభలు, సమావేశాలు ర్యాలీలు, ప్రార్ధనలతో హడావుడి చేయడానికి స్కెచ్ గీశారు. కరీంనగర్‌లోని అలుగునూరులో జరిగిన సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పాల్గొన్నారు. సిద్దిపేటలో పార్టీ సీనియర్ నేత , మాజీ మంత్రని హరీశ్ రావు పాల్గొన్నారు. ఇక గత కొన్ని నెలలుగా యాక్టివ్ పాలిటిక్స్ కు దూరంగా ఉన్న ఎమ్మెల్సీ కవిత కూడా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంత వరకూ బానే ఉన్నా.. బీఆర్ఎస్‌కు ఆ కార్యక్రమంతో ఎలాంటి మైలేజ్ దక్కలేదు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ సాధన కోసం సావు నోట్లో తలపెట్టి వచ్చానని చెప్పుకునే కేసీఆర్ ఆ ప్రోగ్రాంలో కూడా ఎక్కడా కనిపించలేదు. కనీసం ఫామ్ హౌస్ వదిలి బయటకు రాలేదు. దీంతో బీఆర్ఎస్ దీక్షా దివస్ అంటూ ఎంతగా హంగామా చేసినా జనం పెద్దగా పట్టించుకోలేదు. అది పూర్తిగా ప్రజలకు సంబంధం లేని పార్టీ కార్యక్రమంగా మిగిలిపోయి గులాబీ శ్రేణులకు పెద్ద షాక్ ఇచ్చింది.అలా అట్టర్ ఫ్లాప్ షోలు నిర్వహిస్తున్న కారు పార్టీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తండ్రి కేసీఆర్ బాటనే ఫాలో అవుతూ మరో పెద్ద షాక్ ఇచ్చారు.. కేసీఆర్ స్థానంలో పార్టీ బాధ్యతలను తన భుజస్కంధాలపై వేసుకుని నడిపించిన కేటీఆర్ ఇప్పుడు రాజకీయాలకు బ్రేక్ అంటూ ఎక్స్ వేదికగా చేసిన ప్రకటన సంచలనం రేపింది. రాష్ట్రంలో రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన ఈ ఏడాది కాలంలో ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు సంబంధించి కేటీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఇంటా బయటా వస్తున్న విమర్శల నేపథ్యంలో కేటీఆర్ రాజకీయాలకు బ్రేక్ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇది తాత్కాలిక బ్రేకా.. రాజకీయ సన్యాసమా అంటూ నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు. కేటీఆర్ సోదరి పోలిటికల్ గా యాక్టివ్ అవ్వడం, ఆ
వెంటనే కేటీఆర్ యాక్టివ్
పాలిటిక్స్ కు బ్రేక్ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేటీఆర్ పార్టీని ముందుండి నడిపించడంలో విఫలమయ్యారని కేసీఆర్ కూడా భావిస్తున్నారనీ, అందుకే కుమార్తె కవితను రంగంలోకి దింపారన్న టాక్ ఉంది. లేకపోతే పార్టీ పూర్తిగా హరీష్‌రావు చేతుల్లోకి వెళ్లిపోతుందన్న భయంతో గులాబీబాస్ కూతుర్ని యాక్టివ్ చేయాలని భావిస్తున్నారంట.



# మన హైదరాబాద్ సేఫేనా...

హైదరాబాద్:హైదరాబాద్‌లో కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. ఇది పర్యావరణ సమస్యగా మారుతుంది. భాగ్యనగరం ప్రస్తుతం అత్యధిక ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా 531వ స్థానంలో ఉంది. తెలంగాణలోని మిగిలిన ప్రాంతాల కంటే కాలుష్యం 1.18 రెట్లు ఎక్కువగా ఉంది.హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యం పెరుగుతోంది. తాజాగా.. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా విడుదల చేసింది. దీని ప్రకారం వివిధ ప్రాంతాల్లో మోడరేట్, పూర్ ఎయిర్ క్వాలిటీ ఉంది. నవంబర్ మెలలో గాలి నాణ్యత గణనీయమైన హెచ్చుతగ్గులు నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది.నగరంలోని సనత్‌నగర్ ప్రాంతంలో గాలి నాణ్యత బాగా క్షీణించిందని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి స్పష్టం చేసింది. నవంబర్ 30న పూర్ ఎయిర్ క్వాలిటీ నమోదైంది. మరోవైపు జూ పార్క్ ప్రాంతంలో నవంబర్ 28, 29, 30 తేదీల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో వరుసగా 167, 167, 163 నమోదైంది. ఈ గణాంకాలు మోడరేట్ కేటగిరీ కిందకు వస్తాయని అధికారులు చెబుతున్నారు.

అటు బొల్లారం పారిశ్రామిక జోన్, ఇక్రిసాట్ పటాన్‌చెరు, న్యూ మలక్‌పేట్, సోమాజిగూడ, సెంట్రల్ యూనివర్శిటీ, రామచంద్రపురం, నాచారం, ఈసీఐఎల్, కాప్రా, కోకాపేట్, కొంపల్లి మున్సిపాలిటీ, ఐఐటిహెచ్ సహా అనేక ఇతర ప్రదేశాల్లో మోడరేట్ గణాంకాలే నమోదయ్యాయి. గత సంవత్సరంతో పోల్చితే.. ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యత క్షీణించిందని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి స్పష్టం చేసింది.

ఎయిర్ క్వాలిటీ ఇలా..
0-50: బాగుంది
50-100: మితమైన కాలుష్యం
100-200: పూర్ ఎయిర్
200-300: అనారోగ్యకరమైనది
300-400: తీవ్రమైన కాలుష్యం
400-500+: ప్రమాదకరమైన కాలుష్యం

అందరి బాధ్యత..
భవిష్యత్తు తరాల మనుగడకు ఇబ్బంది లేకుండా పర్యావరణాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని.. మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు, జాతీయ కాలుష్య నియంత్రణ రోజు సందర్భంగా.. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేశారు. ఈ ఏడాది 'స్వచ్ఛమైన గాలి, పచ్చని భూమి-సుస్థిరమైన జీవనం వైపు అడుగు' అనే నేపథ్యంతో కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్టు ప్రకటించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆంధ్వర్యంలో కాలుష్య నియంత్రణ రోజును నిర్వహిస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటుతూ, పర్యావరణ పరిరక్షణకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మల్లయ్య డెడ్ బాడీ భద్రపరచండి..
## ములుగు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు..



హైదరాబాద్ :ములుగు ఎన్‌కౌంటర్ కేసుపై హైకోర్టులో మంగళవారం విచారణ చేపట్టింది. మృతదేహాలను పోస్ట్ మార్టం ప్రక్రియ సరిగ్గా చేయలేదని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనికి ప్రభుత్వ తరుపు న్యాయవాది సమాధానమిస్తూ.. 8 మంది వైద్య నిపుణులతో పంచనామా పూర్తి చేశామని కోర్టుకు తెలిపారు.అనంతరం, ఎన్‌కౌంటర్ పరిణామాలతో పాటు తదుపరి చర్యలు, పోస్ట్ మార్టం రిపోర్ట్‌ను అందజేయాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. మృతి చెందిన మల్లయ్య మృతదేహం తప్ప మిగిలిన మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోర్టు చెప్పింది. అయితే.. మృత దేహాలు భద్రపరచడం ద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు కోర్టు వెల్లడించింది

# విశాఖ, విజయవాడ మెట్రోలకు గ్రీన్ సిగ్నల్



విజయవాడ:విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్టు మొదటి దశ డీపీఆర్, విజయవాడ మెట్రో రైల్ మొదటి దశ డీపీఆర్‌లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొదట విశాఖ మెట్రోరైల్ డీపీఆర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించించింది. విశాఖ మెట్రో మొదటిదశలో 46.23 కిలోమీటర్ల మేర మూడు కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకూ 34.4 కిలోమీటర్ల మేర విశాఖ మెట్రోరైలు ఒకటో కారిడార్ గా డీపీఆర్‌లో ప్రభుత్వం పేర్కొంది.గురుద్వారా నుంచి పాతపోస్ట్ ఆఫీసు వరకూ 5.08 కిలోమీటర్ల మేర రెండో కారిడార్ ను నిర్మించనున్నారు. మూడో కారిడార్ గా తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేర్ వరకూ 6.75 కిలోమీటర్ల మేర నిర్మాణం చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలో మొత్తం 11,498 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా వేశారు. రెండో దశలో 30.67 కిలోమీటర్ల మేర కొమ్మాది నుంచి భోగాపురం విమానాశ్రయం వరకూ కారిడార్ నిర్మాణం చేపడతారు. ఏపీ ప్రభుత్వం నిర్ణయం అనంతరం ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి కె.కన్నబాబు ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు మొదటి దశ డీపీఆర్‌కు సైతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును రెండు దశల్లో (కారిడార్ 1ఎ, 1బిగా) మొత్తంగా 38.4 కిలోమీటర్ల మేర నిర్మాణం చేపట్టాలని సర్కార్ భావిస్తోంది. విజయవాడ మెట్రో ఫేజ్ 1కు సంబంధించిన డీపీఆర్ను మెట్రో రైల్ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఆ డీపీఆర్‌కు ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టును మొత్తంగా రూ.11,009 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. కారిడార్ 1ఎ, బి లాగ విజయవాడ మెట్రో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు భూసేకరణ కోసం రూ.1,152 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించేలా డీపీఆర్ సిద్ధం చేసింది. విజయవాడ మెట్రోరైలు రెండో దశలో భాగంగా మూడో కారిడార్‌ను దాదాపు 27.75 కిలోమీటర్ల మేర నిర్మించాలని సర్కార్ యోచిస్తోంది. మెట్రో 1ఎ కారిడార్లో భాగంగా గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు నిర్మిస్తారు.

# ఏడాది ఘనమా...గణమా...

### సూపర్ అంటున్న అధికార పార్టీ..
### ఫెయిల్యూర్ స్టోరీస్ అంటున్న ప్రతిపక్షాలు




హైదరాబాద్:రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. ఏడాది పాలనలో సాధించిన రికార్డులు అన్నీ ఇన్నీకావు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయని పనులు చేసి చూపించింది. అన్నింటిలో ముఖ్యంగా చెప్పుకోదగినది.
: 40 సంవత్సరాల తర్వాత ఆక్రమణలు పూర్తిగా నిలిపివేశారు. చెరువుల పునరుద్ధరణ చాలా కీలకమైన అంశం. 50 ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇచ్చింది. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేలా భవిష్యత్తుకు తగ్గట్టుగా మౌలిక వసతుల రూపకల్పన చేపట్టిన దేశంలో ఫస్ట్ నగరం హైదరాబాద్.భారతదేశంలో తొలి పరిశ్రమ ఆధారిత నైపుణ్య విశ్వవిద్యాలయం. దక్షిణ భారత్‌లో అతిపెద్ద క్రీడల విశ్వవిద్యాలయంతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగానికి ఉచిత విద్యుత్, రైతులకు 247 విద్యుత్ సదుపాయం వంటివి ఇందులో కీలకమైనవిహైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ బస్సులను పూర్తిగా తొలగించింది. 3,000 వేల విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టడం మరో అంశం. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద గాంధీ విగ్రహం, 200 ఎకరాల గాంధీ స్మారక నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ ప్రజల అవసరాల కోసం గోదావరి నుంచి త్రాగు నీరు సరఫరా చేయడం మరో అంశం.మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో..: భవిష్యత్ నగర ప్రణాళికలు అన్నీఇన్నీకావు. భారత్‌లో అత్యాధునిక నగరంగా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌తో పాటు నాలుగో నగరానికి శ్రీకారం చుట్టింది. రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లల కోసం ఆహార, కాస్మెటిక్ ఛార్జీలు పదేళ్ల తర్వాత పెంపు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, పారిశ్రామికవేత్తలకు రుణాలు- లక్ష మంది మహిళా కోటీశ్వరులను సృష్టించే లక్ష్యం. సమగ్ర కుల జనగణన ? విధానాలు, కేటాయింపుల సమీక్షలతోపాటు దళిత, గిరిజన, బీసీ మరియు మైనారిటీ విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయి రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేస్తోంది. అవినీతితో కూడిన ధరణి పోర్టల్‌ను పూర్తిగా జాతీయ సంస్థ ఔఐఅకి అప్పగించి కీలక మార్పులు చేపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలను కలుసుకునే అవకాశం, మీడియా స్వేచ్ఛ పునరుద్ధరణ భవిష్యత్ తరాలకు హానికరం కాకుండా మాదక ద్రవ్యాలపై పోరాటం, తొలి ఏడాదిలో గరిష్ఠ పెట్టుబడుల ఆకర్షణ ? విదేశీ, దేశీయ, ప్రజా పెట్టుబడులు.ప్రాంతీయ రింగ్ రోడ్, రింగ్ రైలు ప్రాజెక్టులు, మెట్రో రైలు విస్తరణ ? తదుపరి దశ ప్రారంభం టియర్-2 పట్టణాల్లో పారిశ్రామికాభివృద్ధి మొదలైనవి. వరంగల్ రెండో రాజధానిగా భారీ అభివృద్ధి ప్రాజెక్టులు శ్రీకారం చుట్టింది. ఇందిరమ్మ ఇళ్ళ కోసం 400,000 ఇళ్లకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి రూ. 10 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్‌కేర్ సదుపాయాలు కల్పించింది. ప్రజా వాణిలో 5 లక్షల ప్రజా సమస్యల పరిష్కారం చేపట్టింది. ప్రతి నెల మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల చెల్లింపు మరో కీలకమైన అంశం. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు అంతా సిద్ధమైంది. రాష్ట్ర గౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా తయారైంది. ఏ పనైనా ఇంకా పూర్తిగా ఆచరణలోకి రాలేదని... చార్జీషీటుకు ప్రతిపక్షాలు రెడీ అవుతున్నాయి.

# చలి కాలం.. జర భద్రం..!!

**అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు**
**రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి**
**పెరుగుతున్న న్యుమోనియా, అస్తమా కేసులు**

చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఛెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల ఓపీ విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి.

**తేమ శాతం**

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది.



అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

**దగ్గు, ఆయాసం**

వాతావరణం చల్లగా ఉండడడంతో ప్రజలు 'సీవియర్ అలర్జీ బ్రాంకైటిస్' బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

**అస్తమా ఉంటే అవస్థే**

అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**నీరు వేడిచేసి తాగాలి**

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి.
ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్‌టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

**గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి**

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

# తమన్‌పై మళ్లీ ట్రోల్స్ షురూ?



మ్యూజిక్ డైరెక్టర్లలో ప్రస్తుతం యమా బిజీగా ఉన్న వాళ్లలో తమన్ ఒకడు. సౌత్‌తో పాటు బాలీవుడ్‌లో తమన్‌కి చాలా ఆఫర్లు వస్తున్నాయి. అందులోనూ బాలయ్య-తమన్ కాంబో అంటే థియేటర్లు ఊగిపోవాల్సిందే. అయితే అలాంటి తమన్‌పై ట్రోలింగ్ కూడా గట్టిగానే జరుగుతూ ఉంటుంది.

ఏ సినిమాకైనా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ (బీజీఎమ్) చాలా కీలకం. ఒక్కోసారి సీన్‌ని ఎలివేషన్ చేయడంలో యాక్టింగ్ కంటే బీజీఎమ్‌యే కీలకపాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా రజినీకాంత్ జైలర్ సినిమానే దీనికి పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్. రజినీ స్టైయిల్‌గా నడిచొస్తుంటే అనిరుధ్ ఇచ్చిన బీజీఎమ్‌కి థియేటర్‌లో ఫ్యాన్స్‌కి పూనకాలు వచ్చేశాయి. నిజం చెప్పాలంటే ఈ సినిమా విజయంలో అనిరుధ్‌కి క్రెడిట్ ఇవ్వక తప్పదు. ఇక మన టాలీవుడ్‌లో కూడా తమన్ ఇచ్చే బీజీఎమ్‌కి చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు.

ముఖ్యంగా బాలకృష్ణ-తమన్ కాంబోలో సినిమా అంటే స్పీకర్లు పగలాల్సిందే. వీరి కాంబోలో ఇప్పటివరకూ వచ్చిన ప్రతి సినిమాకి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు తమన్. రీసెంట్‌గా వచ్చిన డాకు మహారాజ్ అయితే అంతకుమించి అనేలా ఉంది. ఇందులో డాకు మహారాజ్ సీన్లు వచ్చినప్పుడు తమన్ కొట్టిన బీజీఎమ్‌కి గూస్‌బంప్స్ వస్తాయి. ఈ సినిమాకి తమన్ చేసిన మ్యూజిక్‌కి చాలా పేరు వచ్చింది. అయితే తాజాగా ఇందులో బీజీఎమ్ కాపీ అంటూ నెటిజన్లు ఆరోపణలు చేస్తున్నారు. హాలీవుడ్ సినిమా 'బ్లాక్ పాంథర్: వంకాడ ఫరెవర్' గురించి తెలుగు ఆడియన్స్‌కి ఎక్కువమందికి తెలియకపోవచ్చు. కానీ హాలీవుడ్ సినిమాలని ఇష్టపడే వారికి మాత్రం ఈ చిత్రం బాగా తెలుసు. 2022లో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సూపర్ సక్సెస్ అయింది. ప్రపంచవ్యాప్తంగా అనేక భాషల్లో డబ్ అయిన ఈ సినిమా తెలుగులో కూడా అందుబాటులో ఉంది. అయితే ఈ సినిమాలో వచ్చే ఓ బీజీఎమ్.. ఇటీవల డాకు మహారాజ్ చిత్రంలో వినిపించింది.

అయితే ఎక్కువ మందికి ఈ సినిమా తెలియకపోవడంతో పెద్దగా పట్టించుకోలేదు. కానీ కొంతమంది నెటిజన్లు తాజాగా ఈ రెండు సినిమాల్లో బీజీఎమ్స్‌ని పక్కపక్కనే పెట్టి ఓ వీడియోని షేర్ చేస్తున్నారు. ఇది వింటుంటే రెండింటికీ పెద్ద తేడా కనిపించడం లేదు. నిజం చెప్పాలంటే రెండూ ఒకే మాదిరిగా ఉన్నాయి. ఇన్నాళ్లూ మన సినిమాల నుంచి కాపీ అనుకున్నాం.. ఇప్పుడు హాలీవుడ్ నుంచి కూడా అన్న లేపేశాడు అంటూ సరదాగా కామెంట్లు పెడుతున్నారు. అయితే మరి కొంతమంది మాత్రం అబ్బెబ్బే ఇది లేపేయడం కాదు.. స్ఫూర్తి పొందడం.. ఆ మ్యూజికి కంటే తమన్ కొట్టిందే బావుంది అంటూ ఫన్నీ కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి కాపీనా కాదా అనే విషయం పక్కన పెడితే తమన్?పై ఇలాంటి ట్రోలింగ్ జరగడం కొత్త కాదు. ఆయన కొట్టిన బీజీఎమ్స్ ఒరిజినల్ వెర్షన్స్ ఇవే అంటూ యూట్యూబ్, సోషల్ మీడియాలో తరచుగా పోస్టులు కనిపిస్తూనే ఉంటాయి. అయితే ఈసారి మాత్రం సినిమా రిలీజై హిట్ అయిపోయిన ఇన్నాళ్లకి నెటిజన్లు కనిపెట్టారు.



# రంగంలోకి దిగుతున్న రామ్‌చరణ్..

'గేమ్ ఛేంజర్' సినిమాతో పరాజయం చవిచూసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. ప్రస్తుతం RC 16 చిత్రంలో నటిస్తున్నారు. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో చెర్రీకి జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది. గతేడాది చివర్లో సెట్స్ మీదకు వెళ్లిన ఈ సినిమా ఇప్పటికే మైసూర్ లో ఓ షెడ్యూల్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. కొత్త షెడ్యూల్ చిత్రీకరణకు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో ఓ భారీ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతానికి RC 16 అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయింది. ఆల్రెడీ మైసూరులో ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణ పూర్తి చేసుకుంది. తదుపరి షెడ్యూల్ ను మేకర్స్ హైదరాబాద్ లో ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ కీలకమైన అప్డేట్ బయటకు వచ్చింది.

సినిమా కొత్త షెడ్యూల్ షూటింగ్ ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మొదలు కానుందని సమాచారం. దీని కోసం నగర శివార్లలో ప్రత్యేకంగా ఓ సెట్ ను నిర్మించారు. ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్లా ఆధ్వర్యంలో భారీగా ఖర్చు చేసి ఈ సెట్ ను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పీరియాడిక్ రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్పోర్ట్స్ డ్రామా కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. దీనికి తగ్గట్టుగానే ఆనాటి వాతావరణాన్ని ప్రతిబింబించేలా సెట్‌ని నిర్మించారు. రామ్ చరణ్ తో సహా ఇతర ప్రధాన నటీనటులు పాల్గొనే ఈ షెడ్యూల్ లో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. నైట్ షూట్ కూడా జరగనుందని టాక్.

'ఉప్పెన' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దాదాపు నాలుగేళ్లు కష్టపడి బుచ్చిబాబు ఈ కథను సిద్ధం చేసారు. దీని కోసం రామ్ చరణ్ సరికొత్తగా మేకోవర్ అయ్యారు. పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, మీసాలతో మాసీ లుక్‌లో కనిపించనున్నారు. అంతేకాదు ఉత్తరాంధ్ర యాసలో డైలాగ్స్ చెప్పబోతున్నారు. ఇందులో కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్, జగపతి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'మీర్జాపూర్'తో మున్నాభాయ్ గా గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ యాక్టర్ దివ్యేందు ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం కాబోతున్నారు. ఇప్పటికే దివ్యేందు, జగపతి బాబు లుక్స్ రివీల్ చేసారు.

మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో RC 16 సినిమా రూపొందుతోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్ లో కిలారు సతీష్ భారీ బడ్జెట్ తో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. అన్నీ ప్లాన్ చేసుకున్నట్లుగా జరిగితే ఒక ఏడాది లోపలే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని వార్తలు వస్తున్నాయి.

గ్లోబల్ స్టార్ డమ్ అందుకున్న రామ్ చరణ్.. సోలోగా హిట్టు కొట్టి చాలా ఏళ్లయింది. తన తండ్రితో కలిసి చేసిన 'ఆచార్య' డిజాస్టర్ అయింది. రీసెంట్ గా వచ్చిన 'గేమ్ ఛేంజర్' సినిమా కూడా తీవ్ర నిరాశ పరిచింది. శంకర్ షణ్ముగం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్.. బాక్సాఫీస్ దగ్గర దారుణంగా ఫెయిల్ అయింది. దీంతో బుచ్చిబాబు తీస్తున్న RC 16మీదనే మెగా అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. చెర్రీ దీని తర్వాత సుకుమార్ తో RC 16 సినిమా చేస్తారు. 'రంగస్థలం' తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.





# నాగ చైతన్య కోసం

ఇక ఇప్పుడు నాగ చైతన్య కోసం ఆమిర్ ఖాన్ రాబోతోన్నాడు.

ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తండేల్ హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వస్తున్నాడు. తండేల్ టీం చెన్నైలో ప్రమోషన్స్‌ను కంప్లీట్ చేసుకుంది. సాయి పల్లవి, నాగ చైతన్య, అల్లు అరవింద్ ఇలా చెన్నైలో కలిసి సందడి చేశారు. తమిళ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు కార్తీ ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఇక ఈ రోజు ముంబైకి తండేల్ టీం వెళ్లబోతోంది. అక్కడ హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ఆమిర్ ఖాన్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నాడు. నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా తెరకెక్కిన ఈ తండేల్ మూవీలో దేశ భక్తి కూడా ఓ కాన్సెప్టే. పాకిస్థాన్ ఎపిసోడ్స్ చాలా ఇంపాక్ట్ చూపిస్తాయని చందూ మొండేటి చెబుతున్నాడు. అలా పాన్ ఇండియా అప్పీల్ ఉన్న మూవీ కావడంతో హిందీలోనూ భారీ స్థాయిలో సినిమాను రిలీజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక గీతా ఆర్ట్స్, అల్లు అరవింద్ అంటే ఆమిర్ ఖాన్‌కు ప్రత్యేకమే. నాగ చైతన్య అయితే ఆమిర్ సినిమాలో ఓ పాత్రను పోషించాడు.

ఇలా అన్ని రకాలుగా రిలేషన్ ఉంది కాబట్టే తండేల్ హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ఆమిర్ ఖాన్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నాడు. గురువారం నాడు చెన్నైలో జరిగిన తమిళ ప్రమోషన్స్ సక్సెస్ అయ్యాయి. ఇక ఇప్పుడు ముంబైలో టీం అడుగు పెట్టింది. హిందీ ట్రైలర్‌కు ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి. అసలే సాయి పల్లవి అక్కడ రామాయణ్ అంటూ బీ టౌన్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

మరి తండేల్ మూవీకి అక్కడ ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి. నార్త్ ఆడియెన్స్ మన తెలుగు సినిమాల్ని ఇప్పుడు ఎక్కువగానే ప్రేమిస్తున్నారు. ఒక్కసారి కనెక్ట్ అయితే కాసుల వర్షాన్ని కురిపిస్తున్నారు. ఇక ఈ మూవీకి తెలుగులో అయితే విపరీతమైన బజ్ ఏర్పడింది. దానికి ప్రధాన కారణం సంగీతం. దేవీ శ్రీ ప్రసాద్ ఇచ్చిన పాటలు ఇప్పటికీ యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. బుజ్జి తల్లి, హైలెస్సా పాటలు యూత్‌కు తెగ నచ్చేశాయన్న సంగతి తెలిసిందే.

# హింసించాక టైటిల్ పెట్టాం..

లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు.





# పెళ్లి కూతురైన మన్మథుడు హీరోయిన్ అన్షు..

అక్కినేని నాగార్జున నటించిన మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా సూపర్ ఫేం సంపాదించింది అన్షు. ఈ భామ లాంగ్ గ్యాప్ తర్వాత టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్ ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న మజాకా చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది.

అక్కినేని నాగార్జున నటించిన మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా సూపర్ ఫేం సంపాదించింది అన్షు. ఈ భామ లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలో నటిస్తుందని తెలిసిందే. టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్ ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, అన్షు మరో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా అన్షుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ లుక్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. ఇందులో అన్షును స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న పెళ్లికూతురు గెటప్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న మజాకా ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో సరికొత్తగా కనిపిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాడు.

ఇటీవలే విడుదల చేసిన బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఇక హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్.. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటూ రీతూ వర్మ డైలాగ్స్‌తో సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేసింది.



# విశ్వక్ సేన్ స్ట్రాంగ్ కౌంటర్

విశ్వక్ సేన్ నటించిన లైలా చిత్రం ఫిబ్రవరి 14న థియేటర్లలో రిలీజ్ కాబోతుంది. దీంతో ఈ సినిమా విజయం సాధించాలని తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు విశ్వక్. ఈ సందర్భంగా అలిపిరి నడక మార్గంలో తీసుకున్న వీడియోని షేర్ చేశాడు విశ్వక్. దీన్ని తన ట్విట్టర్ అకౌంట్‌లో పోస్ట్ చేస్తూ "లైలా సినిమాలో మోటు మాటలకు, డబుల్ మీనింగ్‌లకి అక్కడ వెంకన్న స్వామి వారికి సారీ చెప్పి వచ్చేయండి సర్ ఏవిశ్వక్ సేన్" అంటూ క్యాప్షన్ ఇచ్చారు జర్నలిస్ట్ మూర్తి.

ఈ ట్వీట్‌కి విశ్వక్ ఘాటుగా రియాక్ట్ అయ్యాడు. బ్రహ్మానందం ఓ సినిమాలో చెప్పిన డైలాగ్ వీడియోతో కౌంటర్ ఇచ్చాడు. "తప్పు మీది కాదయ్యా.. కాలానిది.. భార్య వడ్డించేటప్పుడు ఇంకాస్త పెట్టు అంటే బయటున్నవాడు ముద్దు అనుకుంటున్నాడే కానీ ముద్ద అనుకోవడం లేదు.. గదిలోకి వెళ్లి భజన చేసుకుందామంటే తప్పు.. వేసుకుందామంటే తప్పు.. చేసుకుందామంటే తప్పు.. వాళ్ల వాళ్ల సంస్కారాన్ని బట్టి నీతి బూతు ఆధారపడి ఉంటాయి.. ఇప్పటికైనా తెలుసుకున్నందుకు చాలా సంతోషం" అంటూ బ్రహ్మానందం వీడియోని విశ్వక్ షేర్ చేశాడు. "దీనికి మధ్యలో దేవుడ్ని లాగొద్దు దేవీ" అంటూ క్యాప్షన్ ఇచ్చాడు విశ్వక్. ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మంచి కౌంటర్ ఇచ్చారు అంటూ విశ్వక్‌ని సపోర్ట్ చేస్తున్నారు నెటిజన్లు. ఇక లైలా సినిమా విషయానికొస్తే ఇందులో విశ్వక్ లేడీ గెటప్‌లో కూడా కనిపించబోతున్నాడు. ఇప్పటికే రిలీజైన పాటలు, టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సినిమాలో పెంచల్ దాస్.. "ఓహో రత్తమ్మ నాగ రత్తమ్మ" అంటూ ఓ ఫోక్ సాంగ్‌ని కూడా పాడారు. మధుప్రియతో కలిసి పెంచల్ దాస్ పాడిన ఈ పాట చాలా బాగా వచ్చిందంటూ మూవీ టీమ్ అంటుంది. మరి ఈ సినిమాతో విశ్వక్ మరో హిట్ తన ఖాతాలో వేసుకుంటాడేమో చూడాలి. గతేడాది గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీ చిత్రాలతో ఆడియన్స్‌ని పలకరించాడు విశ్వక్. ఇందులో మెకానిక్ రాకీ నిరాశపరచగా మిగిలిన రెండు హిట్ అయ్యాయి



# మజాకా వాయిదా?

సందీప్ కిషన్ మజాకా చిత్రం వాయిదా పడిందంటూ రూమర్లు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అన్ని చోట్లా బిజినెస్ కూడా క్లోజ్ అయినట్టుగా సమాచారం. అసలే టీజర్, పాటలకు మంచి స్పందన రావడం, మంచి ఎంటర్టైన్మెంట్ ఇస్తారన్న గ్యారెంటీ కనిపించడంతో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఫిబ్రవరి 21న రావాల్సిన ఈ చిత్రం ఇప్పుడు వాయిదా పడిందని సమాచారం. తాజాగా ఈ చిత్రం ఫిబ్రవరి 26కి షిఫ్ట్ అయిందని అంటున్నారు.

సందీప్ కిషన్ మజాకా చిత్రానికి సంబంధించిన ఓ రూమర్ ప్రస్తుతం నెట్టింట్లో ట్రెండ్ అవుతోంది. మజాకా చిత్రం ఫిబ్రవరి 21న రిలీజ్ అవుతుందని ఇది వరకే మేకర్లు ప్రకటించారు. కానీ తాజాగా ఈ చిత్రాన్ని వాయిదా వేశారంటూ ఇన్ సైడ్ రిపోర్టులు తెలుస్తున్నాయి. ఈ మూవీని ఫిబ్రవరి 26న విడుదల చేయాలని మేకర్లు నిర్ణయించుకున్నారట. ఈ మేరకు వాయిదా పడ్డ విషయాన్ని మేకర్లు త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తారని అంటున్నారు. మరి అసలు విషయం ఏంటి? ఇందులో ఎంత నిజం ఉందో తెలియాలంటే ఇంకొన్ని గంటలు ఆగాల్సిందే.

ఊరు పేరు భైరవ కోన అంటూ సందీప్ కిషన్‌కు మంచి హిట్ వచ్చింది. దీంతో మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యాడు. దీంతో పాటుగా రాయన్ మూవీలో మంచి రోల్ పడింది. ఆ మూవీలో తన రోల్‌కు మంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. అలా సందీప్ కిషన్‌కు తమిళంలోనూ మార్కెట్ ఏర్పడింది. ఈ క్రమంలో విజయ్ తనయుడితో ఓ చిత్రాన్ని ప్లాన్ చేశాడు. అది పాన్ ఇండియా రేంజ్‌లో రెడీ అవుతోంది. ఈ లోపు ఇక్కడ ఓ లోకల్ మూవీని ఫినిష్ చేసేశాడు. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రావు రమేష్, సందీప్ కిషన్ ప్రధాన పాత్రల్లో మజాకా అనే చిత్రం తెరకెక్కించింది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడి నోటి దూల, ఆయన మాట్లాడిన మాటలు, రేగిన వివాదంతో మజాకా చిత్రం ఒక్కసారిగా ట్రెండ్ అయింది. చివరకు హీరోయిన్ మీద చేసిన వ్యాఖ్యలకు సారీ చెప్పి వెనక్కి తగ్గాడనుకోండి అది వేరే విషయం. ఇక ఇప్పుడు మజాకా మూవీ మీద ఓ రూమర్ వస్తోంది. మజాకా మూవీ వాయిదా పడిందని, ఫిబ్రవరి 26న రానుందని అంటున్నారు. ఏపీ, సీడెడ్ ఇలా అన్ని ఏరియాల్లో ఆల్రెడీ బిజినెస్ డీల్స్ కూడా క్లోజ్ అయ్యాయ్ అని అంటున్నారు. ఈ మూవీకి మంచి ఓపెనింగ్స్ వచ్చేలా ఉన్నాయి. రావు రమేష్, సందీప్ కిషన్ క్రేజీ కాంబోకి, కామెడీకి కాసుల వర్షం కురిసేలా ఉంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,